# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 07-5-2024 | సంపుటి: 17 | సంచిక: 57 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## లిక్కర్ కేసులో కవితకు దక్కని ఊరట



**బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ**
**పలుమార్లు బెయిల్ దరఖాస్తుల తిరస్కరణ**

న్యూఢిల్లీ,మే6: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోమారు నిరాశే ఎదరుయ్యింది. బెయిల్ ఇచ్చేందుకు కోర్టు తిరస్కరించింది మిగతా 2లో..

## జూన్ 14న నీట్ ఫలితాలు

**జాతీయ పరీక్ష సంస్థ ప్రకటన**
**ఆసిఫాబాద్‌లో నీట్ పేపర్ తారుమారు**
**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అభ్యర్థులు**
**న్యాయం చేయాలని బాధితుల డిమాండ్**



హైదరాబాద్,మే6: నీట్ ఫలితాలు జూన్ 14న వెల్లడిస్తామని జాతీయ పరీక్ష సంస్థ ప్రకటించింది. ఈ నెలాఖరులోగా నీట్ 'కీ' విడుదలయ్యే అవకాశం ఉంది. దేశ వ్యాప్తంగా 704 మెడికల్ మిగతా 2లో..

# నేడు మూడోదశ ఎన్నికలు

**94 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్**
**భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం**
**అహ్మదాబాద్‌లో ఓటేయనున్న ప్రధాని మోడీ**
**పోటీలో అమిత్ షా, జ్యోతిరాదిత్య, శివరాజ్ సింగ్**



న్యూఢిల్లీ,మే6: దేశంలో సార్వత్రిక ఎన్నికలు కొనసాగుతున్నాయి. మొత్తం ఏడు విడతల్లో ఎన్నికలు జరగనుండగా.. రెండు విడతలు పూర్తయ్యాయి. మూడో విడతలో భాగంగా పది రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 94 పార్లమెంట్ స్థానాలకు మంగళవారం మే7న పోలింగ్ జరగనుంది. ఈ లోక్‌సభ స్థానాల్లో ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రంతో ముగిసింది. మూడో దశలో అసోంలో నాలుగు, బీహార్‌లో ఐదు, ఛత్తీస్‌గఢ్‌లో ఏడు, గోవాలో రెండు, గుజరాత్‌లో 26, కర్ణాటకలో 14, మధ్యప్రదేశ్‌లో 8, మహారాష్ట్రలో 11, ఉత్తరప్రదేశ్‌లో 10, పశ్చిమ బెంగాల్‌లో 4 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే జమ్మూ కాశ్మీర్‌లో ఒకటి, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయ్యూలో రెండు స్థానాల్లో పోలింగ్ జరగనుంది. మిగతా 2లో..




# అభివృద్ధిలో భారత్ ముందంజ

**రిజర్వేషన్ల రద్దు ప్రచారం దుర్మార్గం**
**మతపరమైన రిజర్వేషన్లు రద్దు చేస్తాం**
**పెద్దపల్లి ప్రచార సభలో బిజెపి అధ్యక్షుడు నడ్డా**

పెద్దపల్లి,మే6: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ నంబర్ వన్ అవుతుందని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఫార్మా, పెట్రో కెమికల్స్ రంగాల్లో దేశం రెండో స్థానంలో ఉందని తెలిపారు. పెద్దపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. గతంలో మొబైళ్లు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే వాళ్లమని గుర్తుచేశారు. ప్రస్తుతం మేడిన్ ఇండియా ఫోన్లు వాడుతున్నామన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానంలో ఉందని చెప్పారు. దేశంలో 56 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించినట్లు నడ్డా వివరించారు. 52 వేల కిలోమీటర్ల మేర రైల్వే విద్యుదీకరణ చేసినట్లు తెలిపారు. 'దేశంలో విమానాశ్రయాల సంఖ్య 148కి పెంచాం. లక్షలాది గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాం. 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందిస్తున్నాం. పేదలకు 4 కోట్ల ఇళ్లు కట్టించాం. మిగతా స్టేట్ రౌండప్ లో

## ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిప్పులవాన

**ప్రతాపం చూపిస్తున్న భానుడు**
**అక్కడక్కడా వర్షాలతో కొంత చల్లని వాతావరణం**
**తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడే ఛాన్స్**
**ఖమ్మంలో గాలివాన బీభత్సం**
**ఉరుములు మెరుపులతో కూడిన వాన**
**కరెంట్‌కు తీవ్ర అంతరాయం**

హైదరాబాద్,మే6: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భానుడు నిప్పులు కురిపిస్తోన్న వేళ హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రజలకు కూల్ న్యూస్ అందించింది. రాగల 5 రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించిన అధికారులు.. ఈ మేరకు ఆయా జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, కొన్ని జిల్లాల్లో వడగాలులు కూడా కొనసాగే మిగతా స్టేట్ రౌండప్ లో

## పంటనష్టపోయిన రైతులకు పరిహారం

**ఖాతాల్లో నగదు జమచేస్తూ ఉత్తర్వులు**
**ఈసి అనుమతితో జీవో జారీచేసిన తెలంగాణ**

హైదరాబాద్,మే6: తెలంగాణలో పంట నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో పంట నష్టపోయిన బాధిత రైతులకు పంట నష్టం నిధులు విడుదల చేసింది ప్రభుత్వం. ఈ మేరకు జీవో విడుదల చేసింది. పంట నష్టం నిధులు విడుదల చేసేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15,814 ఎకరాల్లో పంట నష్టం జరుగగా.. 15,246 మంది రైతులకు మిగతా 2లో..






## రాష్ట్ర వ్యాప్తంగా హోమ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

**ప్రశాంతంగా కొనసాగుతున్న హోం ఓటింగ్**
**పరిశీలించిన సిఇవో వికాస్ రాజ్**

హైదరాబాద్,మే6: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హోమ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పక్రియ కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా హోం ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నప్పటికీ.. పోస్టల్ బ్యాలెట్ మాత్రం కొంత మందకోడిగా సాగుతుంది. ఇక పోలింగ్ నిర్వహణ కోసం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎలక్షన్ కమిషన్ మిగతా స్టేట్ రౌండప్ లో

# ఒడిషాలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు

**అధికారంలోకి రాగానే హామీలు నెరవేరుస్తా**
**ఒడిషా ప్రచారంలో ప్రధాని మోడీ**




భువనేశ్వర్,మే 6: ఒడిశాలో రెండు యాగాలు జరుగుతున్నాయని.. ఒకటి దేశంలో మరోసారి ఎన్డీఏ సర్కార్ ఏర్పాటు చేయడానికి, మరోటి రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని డబల్ ఇంజిన్ సర్కార్ కోసమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మోదీ సోమవారం బర్హంపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఒడిశాలో బీజేపీ డబల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ రాబోతోందని మీ ఉత్సాహం తెలియజేస్తోంది. బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి మిగతా 2లో..

## రిజర్వేషన్ల పరిమితిని 50శాతం పరిమితి తొలగిస్తాం

**దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం**
**రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి**
**మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్ వెల్లడి**




భోపాల్,మే6: కుల ఆధారిత రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ పరిమితిని తొలగించి దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు రిజర్వేషన్ల కోటాను కాంగ్రెస్ మిగతా 2లో..

# ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

**ఎన్నికలయ్యాక ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు**

**బిజెపి, బిఆర్ఎస్‌లతో దేశానికి ప్రమాదం**
**మధిరలో ప్రచారంలో డిప్యూటి సిఎం భట్టి**
**కేసీఆర్ భాష మార్చుకో**
**ఇష్టం వచ్చినట్లు ప్రేలితే ఊరుకోం**
**డిప్యూటి సిఎం భట్టి ఘాటు హెచ్చరిక**

ఖమ్మం,మే6: ఎన్నికల ముందు తాము ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియగానే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తారని శుభవార్త మిగతా స్టేట్ రౌండప్ లో



## అమిత్ షా మార్ఫింగ్ వీడియో



**27మందిపై కేసులు పెట్టామన్న సిపి**

హైదరాబాద్,మే 6: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్‌పై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. ఫేక్ వీడియోకు సంబంధించి సోషల్ మీడియాలో సర్కులేషన్‌పై అందిన ఫిర్యాదు నేపథ్యంలో మొత్తం 27 కేసులు నమోదు చేసినట్లు తెలపారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసామని... వారు కండిషన్ బెయిల్‌పై బయటకు వచ్చినట్లు చెప్పారు. వాళ్ళ దగ్గర నుంచి సెల్ ఫోన్స్, లాప్‌టాప్స్ సీజ్ చేశామన్నారు. ట్విట్టర్‌కు లెటర్ పెట్టి వివరాలు తెలుసుకున్నామని చెప్పారు. మొదట ఇక్కడ నుంచే స్టార్ట్ అయినట్లు వివరాలు వచ్చాయని.. దానిపై విచారణ చేస్తున్నామని మిగతా 2లో..

# కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం

**మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కారు**
**ఎన్నికల ప్రచారంలో మండిపడ్డ కేటీఆర్**
**కరీంనగర్‌లో కాంగ్రెస్ పోటీయే కాదు**
**బిజెపితోనే మనకు పోటీ**
**కష్టపడితే గెలుపు మనదే: కేటీఆర్**

సిరిసిల్ల,మే6: కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపెట్టి.. మోచేతికి బెల్లం పెట్టి మోసపూరిత హామీలతో గెలిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో ఒక్కటి అమలు చేసి మొగుళ్లకు మహిళకు తాకులాట పెట్టిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు అయ్యాయా? చెప్పాలరన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతి నగర్, గాంధీచౌక్, తెలంగాణ చౌక్‌లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి.. కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. నేత కార్మికుల కోసం రూ.3వేలకోట్లు ఖర్చు చేసి కార్మికులను కాపాడుకున్నామన్నారు. ఐదేళ్లలో రూపాయి మందు పంచలేదని.. మీరు నాకు ఇచ్చిన దయ అన్నారు. రాజకీయంగా జన్మనిచ్చింది సిరిసిల్లనేనన్నారు. సిరిసిల్ల పట్టణం అతి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. అబద్దాలు చెపితే డిజిటల్ ప్రపంచలో ఒక్క నిమిషాల్లో దొరికిపోయారన్నారు. అన్నమో రామచంద్ర అనే పరిస్థితి వచ్చిందని.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ని పట్టుకొని పట్టుకొని కాంగ్రెస్ నేతలు మిగతా స్టేట్ రౌండప్ లో



## తెలంగాణలో బిజెపికి టిడిపి మద్దతు

**పార్టీ సీనియర్ నేత అరవింద్ కుమార్‌గౌడ్ ప్రకటన**

హైదరాబాద్,మే6: తెలంగాణలో బిజెపికి మద్దతు ఇవ్వాలని టిడిపి నిర్ణయించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఏపీలో సార్వత్రిక ఎన్నికలు, తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు ఈనెల 13న జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశం - బీజేపీ - జనసేన ఎన్డీఏ కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో కూడా బీజేపీ పార్టీకి మిగతా 2లో..

## రాముడిపై అద్దంకి అనుచిత భాషణ

**దుమారం రేపుతున్న కాంగ్రెస్ నేత వ్యాఖ్యలు**
**చర్యలు తీసుకోవాలని హిందూసంఘాల మండిపాటు**



హైదరాబాద్,మే6: హిందువులు, శ్రీరాముడిపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడవి తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాముడు మీ చిన్నాయనా, సీత మీ చిన్నమా అంటూ చేసిన వ్యాఖ్యలపై హిందూ సంఘాలు మండి పడుతున్నాయి. ఆదిలాబాద్‌లో జరిగిన రాహుల్ గాంధీ సభలో అద్దంకి ప్రసంగించారు. తెలంగాణలో తాము హిందువులం, హిందువులం అని అంటున్నారని, రాముడు మీకు చిన్నాయనా? సీత మీకేమైనా చిన్నమ్మనా మీరేమైనా రాముడి మిగతా 2లో..

## అధైర్యం వద్దు సకాలంలో వడ్లు కొంటాం

– అదనపు కలెక్టర్ మోతిలాల్

ప్రజాజ్యోతి మే 06(చెన్నూరు)

పండించిన ప్రతీ రైతు వడ్లు ప్రభుత్వమే సకాలంలో కొనుగోలు చేస్తుందని, కావున ఏ ఒక్క రైతు అధైర్య పడాల్సిన అవసరం లేదని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ చెన్నూరు మండలంలోని పలు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో అన్నారు. జిల్లాలోని 19మిల్లులు, పెద్దపల్లి జిల్లాలో 138మిల్లులు అందుబాటులో ఉండగా, ఇప్పటికే దాదాపు 7వేల మంది రైతుల



వద్ద నుండి 50వేలకు పైగా మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి, 39కోట్ల రూపాయల వరకు రైతులకు చెల్లింపులు జరిపామని కావున ఏ రైతూ ఆందోళన చెందకుండా నాణ్యమైన వడ్లు సమీపంలోని వడ్ల కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి గిట్టుబడి ధర పొందాలని ఆయన సూచించారు. అనంతరం కిష్టంపేట రైతు వేదికలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమావేశంలో పాల్గొని రైతు నుండి తూకం వేసిన వెంటనే వడ్లు మిల్లుకు పంపించాలని, ప్రతీ రోజూ క్రమం తప్పకుండా వడ్లు కొనుగోలు చేయాలని, సెంటర్ నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే జిల్లా అధికారుల సమాచారం అందించి, వారి సలహాలు పాటించాలని, రైతు వద్ద నుండి వడ్లు కొనుగోలు చేసే క్రమంలో పరిమితికి మించి తూకం వేస్తే ఉపేక్షించేది లేదని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన సెంటర్ నిర్వాహకులను హెచ్చరించారు.

### ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులుగా శంకర్

మందమర్రి , మే 06(ప్రజాజ్యోతి) :

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మందమర్రి మండల అధ్యక్షులుగా పట్టణానికి చెందిన



సకినాల శంకర్ నియమితులయ్యారు. సొసైటీ అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్ సోమవారం సకినాల శంకర్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షులు నడిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, ఎండీ. జావిద్ పాషా, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## దళితులను దూషించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

నిర్మల్ మే 6 ( ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం కదిలి గ్రామానికి చెందిన శేషారావు నార్వాడి అనే వ్యక్తి ఫేస్బుక్లో దళితులను కించపరిచే విధంగా అసభ్య పదజాలాన్ని ఉపయోగించి మాట్లాడాడని వెంటనే అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సోమవారం రోజు అంబేద్కర్ యువజన సంఘం నిర్మల్ జిల్లా పక్షాన




దిలావర్పూర్ మండల్ ఎస్సై ని కలిసి వినతి పత్రం అందజేశారు. 24 గంటలలో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ పంపాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో కే. వెంకట స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బత్తుల రంజిత్ కుమార్ జిల్లా అధ్యక్షుడు, జైల లింగయ్య, సిపురి సిద్ధార్థ, సప్పల రవి, దయాకర్, రజినేష్, ప్రసాద్, మాణిక్యం, సంజయ్ అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉంటే నే అభివృద్ధి

### బోథ్ లో నాయకులు ఇంటింట ప్రచారం

నేరడిగొండ మే 5, (ప్రజా జ్యోతి)

కేంద్రంలో బీజేపీ సర్కార్ ఉంటే నే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు






అవుతాయి అని బిజె పి మండల శాఖ నాయకులు అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బోథ్ మండలం లోని మర్లపల్లి, పట్నా పూర్, నక్కలవాడ గ్రామంలో మండల అధ్యక్షులు బోరే రవీం దర్ పిఏఎస్ఎస్ చైర్మన్ ప్రశాం త్, మాజీ ఎంపీపీ కిషన్, మాజీ ఎంపీటీసీ భోజన్న ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అధి క మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా కరపత్రాలు ప్రజలకు అందజేస్తూ కేంద్ర ప్రభుత్వ పథ కాలను వివరిస్తూ ప్రచారం ని ర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో గత పది సంవత్సరాలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అని, పేద ప్రజల సంక్షేమానికి అనేక పథ కాలు అమలు చేసి పేదల అ భ్యున్నతికి కృషి చేశారని అన్నా రు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి ఎంపీగా గెలిస్తే మోడీ నాయకత్వంలో ఇక్కడ ప్రాంత సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసి సభ్యులు, రమే ష్, తుకారాం, నారాయణ, బిజె పి మండల నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నా రు.

## ఆరుగురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక

### తుడిచి పెట్టుకు పోతున్న బీ ఆర్ ఎస్ పార్టీ

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి మే 6 ప్రజా జ్యోతి

బీ ఆర్ ఎస్ పార్టీ కి చెందిన ఆరుగురు మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి ల ఆధ్వర్యంలో తన నివాసం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వారికి ఎమ్మెల్యే తో పాటు వేణుగోపాల చారి లు పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే వినోద్,మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి లు మాట్లాడుతూ బెల్లంపల్లి లో బీ ఆర్ ఎస్ పార్టీ తుడిచి పెట్టుకు పోతుందన్నారు.దుర్గం చిన్నయ్య పట్ల విసుగు చెందిన కౌన్సిలర్ లు సీ ఏం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల కు ఆకర్షితు లై మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో బీ ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో 2వార్డు కౌన్సిల్ షేక్ అప్సర్ 4 వ వార్డు కౌన్సిలర్, అస్మా షేక్,10 వ వార్డు కొక్కెర చంద్ర శేఖర్18 వ వార్డు గురుండ్ల లక్ష్మి,,22 వ వార్డు గడ్డం అశోక్ గౌడ్,34 వ వార్డు కౌన్సిలర్ చిట్యాల శ్రీ లక్ష్మి ఉన్నారు.ఈకార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మునిమంద రమేష్, చిలుముల



శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు బండి ప్రభాకర్ యాదవ్, బొడ్డు నారాయణ,నీలి కృష్ణ,కొమ్ముల సురేష్,బొడ్డు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నాగ్‌పూర్ యాత్ర విజయవంతం

మందమర్రి , మే 06(ప్రజాజ్యోతి) : మందమర్రి పట్టణంలోని అంబేద్కర్



భావజాలం కలిగిన యువకులు మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో నాగ్‌పూర్ యాత్ర పూర్తి చేశారు. పట్టణానికి చెందిన గాలిపెల్లి సురేందర్, మంథని సుమన్, దాసరి శ్రావణ్ కుమార్, వేల్పుల కిరణ్, వడ్లూరు వేణు, దూడపాక రాజేందర్, కన్నూరి రాంబాబు, శ్రీనివాస్, దాసరి రాజశేఖర్, లింగంపల్లి శ్రీధర్, వికాస్ విక్కీ, ఉపేందర్, లక్ష్మీనరసింహ స్వామి, పవన్ కుమార్, రామంచి తిరుపతి, స్థానికంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, గ్రామీణ క్రీడాకారులకు అండగా నిలవడం జరిగింది. రాజకీయాలకు అతీతంగా యువకులు పెద్ద సంఖ్యలో ఒకటిగా నిలిచి ఆదివారం ఉదయం మందమర్రి నుండి నాగ్‌పూర్ యాత్ర చేపట్టగా సత్య బోధకుడు భూమన్న, రాం వెంకటేశ్వర్లు, తుంగపిండి ఉపేందర్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఊపి యాత్ర ప్రారంభించారు. యాత్ర పూర్తి చేసుకున్న యువకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ మ్యూజియం, డ్రాగన్ ప్యాలస్, దీక్షాభూమి, నాగలోక కేంద్రం వంటి ప్రాంతాలను సందర్శించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను యువకులు సిద్ధం చేసుకున్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు నిరుద్యోగ యువతకు దక్కకపోవడం దశాబ్దాలుగా దారిద్ర్యంతో సహజీవనం చేస్తున్న పేదల గురించి ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం ఆధ్వర్యంలో మరిన్ని యాత్రలు నిర్వహిస్తూ యువతను చైతన్య పరుస్తూ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా 'బోధించు, సమీకరించు, పోరాడు' సిద్ధాంతాన్ని పాటిస్తూ ముందుకు వెళతామని స్పష్టం చేశారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఆత్రం సుగుణ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

### డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

నిర్మల్ మే 6 ( ప్రజా జ్యోతి )

ఆదిలాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. మామడ మండలంలోని మామడ ,న్యూసాంగ్వి ,పోన్కల్ ,నల్దుర్తి ,దిమ్మదుర్తి ,లింగాపూర్,గాయత్పల్లి గ్రామాలలో సోమవారం ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ ని బారి మెజారిటీ తో గెలిపించాలని ,రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిగా చేయాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి అధ్వైర్యం లో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని, ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కేంద్రంలో అధికారంలోకి రావడానికి పని చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో హస్తం పార్టీకి ఓటు వేసి పార్లమెంట్ లో ఆదిలాబాద్ ఎంపీ గా సుగుణ ని చూడాలని అన్నారు.పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఉపాధి హామి పథకం చట్టం తీసుకొచ్చి 100 రోజులు పని కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ . పది సంవత్సరాలు పరిపాలించిన బి ఆర్ ఎస్, బిజెపి ప్రభుత్వాలు ఉపాధి హామి కూలీలను పట్టించుకోలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది ఉపాధి హామి కూలీలకు రోజు వారి కూలీ 400 రూపాయలు చెల్లిస్తుందని అన్నారు . ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మామడ మండల జెడ్ పి టి సి సోనియా సంతోష్ మండల అధ్యక్షులు అమృత జైసింగ్ ,పార్టీ



మండల అధ్యక్షులు బుజంగా శ్రీనివాస్ రెడ్డి ,మండల పరిషద్ ఉపాధ్యక్షులు ఏనుగు లింగారెడ్డి ,మాజీ జెడ్పిటీసి సమీనా రఫీ, మాజీ బ్లాక్ అధ్యక్షులు రమణ రెడ్డి ,మాజీ సర్పంచ్ బాపయ్య ,పడాల శ్రీనివాస్ ,నర్సారెడ్డి ,మంగు లింగన్న ,రత్నయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి మల్లా రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

నిర్మల్ మే 6 ( ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు సోమవారం రోజు నిర్మల్ మండలము ఎల్లారెడ్డి పేట్ గ్రామము మరియు మామడ మండలములోని బూరుగుపల్లి,కిసాన్ రావు పేట్ గ్రామాలలో ఇంటింట మరియు ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారము నిర్వహించి మాన్య శ్రీ రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి గా చేయవలసిన అవసరం మనందరిపైన ఉన్నదనియు, నెహ్రూ,గాంధీ కుటుంబాలు త్యాగాల కుటుంబాలనియు రాజీవ్ గాంధీ మరణించిన నాటి నుండి ఆ కుటుంబం ప్రధాని పదవి చేతికి వచ్చినా తీసుకోకుండా ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ ని ప్రధాన మంత్రి గా చేసి మన దేశ భవిష్యత్తును కాపాడినారని అలాగే ఇప్పుడు భారత దేశ రాజ్యాంగమును కాపాడుకోవలసిన బాధ్యత మన అందరి పైనా ఉన్నది.

అందుకోసం మన భారత రాజ్యాంగమును కాపాడే మన నాయకుడు రాహుల్ గాంధీ మాత్రమే కనుక కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి శ్రీమతి ఆత్రం సుగుణ నీ ఎంపీ గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ నాయకులు సూర్యకాంత్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్, రియల్ ఎస్టేట్ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ కాంగ్రెస్ విజయపతకము ఎగరవేయడమే ధ్యేయంగా ప్రచారంలో దూసుకుపోతున్న ఒకవైపు తండ్రి.. మరోవైపు కూతురు

ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మే 6

నిర్మల్ నియోజకవర్గం లో అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపే లక్ష్యంగా విజయపతకము ఎగురవేయడమే ధ్యేయంగా ఒకవైపు తండ్రి నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి. మరోవైపు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు న్యాయవాది అల్లూరి కృష్ణవేని ఉదయం 7 గంటల నుండి బయలుదేరి ఉపాధి హామీ కూలీలతో మరియు గ్రామాలలో గడప గడపకు తిరుగుతూ ప్రజా పాలన కోరుకునే కాంగ్రెస్ పార్టీ మన అందరి ప్రియతమా నాయకుడు రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి కావాలని ఉద్దేశంతో మొత్తం నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల బాధలను తెలుసుకుంటూ తమ వంతు జోరుగా ప్రచారంలో ఎండలను భరించుకుంటూ దూసుకుపోతున్నారు. అనంతరం నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది అల్లూరి మల్లారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన గ్యారెంటీలలో మూడు నెలల్లోనే ఐదు గ్యారెంటీ అమలు చేశారని అన్నారు గ్యారెంటీ పథకాల ద్వారా పొందే హక్కుల గురించి వివరించి చెప్పడం జరిగింది ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ పథకం ఎగర ఎగర వేయడమే లక్ష్యంగా ప్రజా పాలన ను కోరుకొని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని రక్షణ కవచమై నిలిచి కార్యకర్తలు నాయకులు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ముందుకు రావాలని



ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగం ఇచ్చిన అమూల్యమైన ఓటుతో అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను గెలిపించి కేంద్రంలో విజయ పథకం ఎగరవేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

## ఇచ్చోడ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్

### కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఎల్లమ్మ గూడ బిఆర్ఎస్ పార్టీ యువకు లు

ఇచ్చోడ రూరల్ మే 6, (ప్రజా జ్యోతి)

ఇచ్చోడ మండలం లో ఏలేటి అశ్విన్ రెడ్డి చేపట్టిన ప్రజా యా త్ర లో భాగంగా ఎల్లమ్మ గూడ గ్రామ యువకులు 30 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి మండల వైస్ ఎంపీపీ జలై జాకు, సిద్దిక్ ఆధ్వర్యంలో అశ్విన్ రెడ్డి సమ క్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు నచ్చి, మా గ్రామం అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకొని అశ్విన్ రెడ్డి సమక్షంలో పార్టీ లో చేరామని తెలియచేశారు. వారందరికీ అశ్విన్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమం లో పార్లమెంట్ నాయకు లు కోవ దౌలత్ రావ్ మోకాశి, షేక్ అజగర్, ఇబ్రహీం, ఫహీమ్, అబుసలీమ్,



నూర్, సొసైటీ వైస్ చైర్మన్ బద్దం పురుషోత్తం రెడ్డి, మండల్ కన్వీనర్ నారాయణ రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ మ హమూద్ ఖాన్, మాజీ ఎంపీ టీసీ ప్రవీణ్ రెడ్డి,మాజీ సర్పంచ్ లచ్చన్న, ఉపసర్పంచ్ అజీమ్, సోయం విక్రమ్, కాంగ్రెస్ సీని యర్ నాయకులు, మల్లయ్య, గౌస్, జగదీష్, రాజేశ్వర్, రవి, లక్ష్మణ్, వివిధ మండలాల కన్వీనర్ లు, ఎంపీటీసీ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప సర్పం చ్ లు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బి సి సెల్, కిసాన్ సెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదిత రు లు పాల్గొన్నారు.

## తుల అరుణ్ కుమార్ సారథ్యం లో పల్లెల్లో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం

### ఉపాధి హామీ కూలీలతో చర వాణిలో ముచ్చటించిన మంత్రి సీతక్క

ఆదిలాబాద్ బ్యూరో మే 6, (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల వేళ ఆసక్తికరమైన రా జకీయ పరిణామాలు చోటు చే సుకుంటున్నాయి. అదిలాబాద్ జిల్లా పార్లమెంటు సీటు ఈసారి కాంగ్రెస్ పార్టీ వశం కావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయక



త్వం ప్రత్యేక దృష్టి సారించింది. కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం అదిలాబాద్ ఎంపీ సీటు గెలుపే లక్ష్యంగా తనవంతుగా ప్రత్యేక ప్రణాళికలు రచిస్తూ మెజారిటీ ఓట్లు సాధించేలా ప్రచార పర్వా న్ని పల్లె పల్లెల్లో జోరుగా ఏఐసీ సీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డి నేటర్ తుల అరుణ్ కుమార్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోనాల మండలం పరిధిలో ఉన్న ఉపాదీ హామీ కూలీలతో ప్రచార పర్వంలో భా గంగా సరదాగా ముచ్చటించారు. ఉపాధి హామీ పథకాన్ని ప్ర వేశ పెట్టి పేద ప్రజలకు కొండం త అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి ఈ లోక్ సభ ఎన్నికల్లో అండగా ఉండాలని పేర్కొన్నా రు. ఉపాది హామీ కూలీల బాగో గులు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు తుల అరుణ్ కుమార్ కు విన్నవించారు. స మస్యల పరిష్కారం కోసం కృషి గావించాలని ఉపాధి హామీ కూ లీలు ప్రత్యేకంగా తుల అరుణ్ కుమార్ కోరారు.

## బాసర గోదావరి ప్రాంతం అపరిశుభ్రం

### పుష్కర ఘాట్ పై దర్శన మిస్తున్న చెత్తాచెదారం..

### నది పవిత్రత ను కాపాడే బాధ్యత అధికారులపై ఉందంటున్న అమ్మవారి భక్తులు

బాసర మే 6 (ప్రజా జ్యోతి)

నిర్మల్ జిల్లా లోని పవిత్ర గోదావరి నది అపవిత్రం గా మారుతుంది.. బాసర గోదావరి నది ప్రాంతంలోని పుష్కరఘాట్ పూర్తిగా చెత్తమయం



అయింది. స్నాన ఘట్టాలపై అధికారులు భక్తులకు అవగహన కల్పించకుండా జాప్యం చేయడం తో ఎక్కడ చూసినా చెత్తతో అపరిశుభ్రంగా కనిపిస్తున్నది.. గోదావరిలో నీటి సామర్థ్యం తగ్గడంతో ఘాట్లపై భక్తులు సమర్పించిన కనుములు,కొబ్బరికాయలు, పువ్వులు ఇతర వ్యర్థ పదార్థాలు పేరుకుపోయాయి. గోదావరి బ్రిడ్జి నుంచి ఘాట్లు మొత్తం ఆపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. దుర్వాసన వెదజల్లి భక్తులు అనారోగ్యం బారిన పడ్తున్నారని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు..భక్తులు గోదావరిలో స్నానాలు చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో స్వచ్ఛ భారత్ పేరిట ఆలయ సిబ్బంది వారానికి ఒకసారి శ్రమదానం చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కరువైంది...భక్తుల ఆరోగ్యం తో పాటు గోదావరి నది పవిత్రత ను కాపాడే బాధ్యత అధికారుల పై ఉంది అమ్మవారి భక్తులు వాపోతున్నారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోదావరి నది స్నాన ఘట్టాలను శుభ్ర పరచి జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

### రోడ్డు పాలైన పేద కుటుంబం

ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి. మే 6

నిర్మల్ జిల్లా కేంద్రం లో సరస్వతి శిశు మందిర్ కాలనీలో బోనగిరి లక్ష్మణ్ తండ్రి గంగయ్య వయసు 50 సంవత్సరములు వృత్తి కూలిపెంటర్ గత సంవత్సరం తన భార్య అనారోగ్యంతో మృతి చెందడం వలన తన కుమార్తె ఆషిత 21 సంవత్సరాలు డిగ్రీ ఫైనల్ చదువుకుంటుంది రోజు మాదిరే గా లక్ష్మణ్ తన కూలి పని కు వెళ్ళగా ఆషిత పరీక్ష రాయడానికి వెళ్లిన క్రమంలో ఉదయం 10-



00 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో మంటలు రావడంతో గమనించిన స్థానికులు వెంటనే ఇంటి యజమానికి సమాచారం ఇచ్చి కరెంట్ వైర్లు తీసి ఇంటిని ఆర్పించేలోపు ఇంట్లో ఉన్న సామాగ్రి బియ్యం పప్పులు ఇంటర్ ఫైనల్ చదువుకుంటున్న పాప పుస్తకాలు చదువుల కోసం నగదు రూపంలో రూ 20,000 తో సహా బట్టలు ఇతర సామాగ్రి కాళీ దద్దమైపోయాయి చుట్టుపక్కన నివాసం ఉంటున్న కొందరు ఈ పేద కుటుంబాన్ని ప్రభుత్వం మరియు అభయహస్తంతో ఆదుకోవాలని కోరుతున్నారు

## కాంగ్రెస్ పార్టీ పొన్నకల్ ఎస్సీ సెల్ గ్రామ కమిటీ ఎన్నిక

దేవరకద్ర, మే 6 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు అడ్డాకుల కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మునగాల హనుమంతు ఆధ్వర్యంలో సోమవారం పొన్నకల్ ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ముక్కు ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా ముష్టిపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఓప్పల్లి అంజన్న, కార్యదర్శిగా ఓపల్లి



రాములు, కోశాధికారిగా దోమ శేఖర్, సలహాదారులుగా కొమ్ము శివన్న, కొమ్ము ఎల్లన్న, నల్లి వెంకటయ్య, ఓప్పల్లి కొండన్న, కొమ్ము దాసు, కొమ్ము బుచ్చన్న, కొమ్ము ఉత్తన్న,లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు తోట శ్రీహరి, మాజీ జెడ్పిటిసి బాల నరసింహులు, నాయకులు ఎమ్మెస్ జాన్, రామన్న, మోహన్, వెంకటయ్య, బండారి కృష్ణయ్య, రాజవర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెలటూరు కృష్ణా రెడ్డి, వెంకటేష్, కురుమతి శేఖర్ రెడ్డి, కావాలి రాజా, వెంకటేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మెకానిక్ ఆంజనేయులు, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు

దేవరకద్ర, మే 6 (ప్రజా జ్యోతి)
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్నచింతకుంట మండలంలో ఎన్నికల



ప్రచారంలో పాల్గొనడానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వాహనాన్ని అడ్డాకుల మండలం బలిజపల్లి స్టేజి దగ్గర సోమవారం సాయంత్రం ఎన్నికల అధికారులు తనిఖీలు చేశారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో చిన్నారి మృతి

గద్వాల్( ప్రజా జ్యోతి) మే 06:
జోగులాంబ గద్వాల్ జిల్లా లో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల చిన్నారి మృతి ఇది తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చనిపోయిన చిన్నారిని చూసి సూపర్డెంట్ డాక్టర్ కిషోర్ పై ఫైర్ అయినా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.హాస్పిటల్ కి నీవు సూపర్డెంట్ ఉండేది నీ ఇష్టం సారంగా వైద్యం చేయడానికి కాదు ఇక్కడ ఉన్నటువంటి వైద్యులను సరైనటువంటి పద్ధతిలో సరైనటువంటి టైంలో ఉంటూ ప్రతి ఒక్కరికి రోగులకు వైద్యం అందించడానికే మిమ్ములను నియమించింది. మీ ప్రైవేట్ హాస్పిటల్లో మంచి వైద్యం చేస్తారు మరి గవర్నమెంట్



హాస్పిటల్ ఎందుకు చేయరు. అలాంటప్పుడు మీరు ఎందుకు ఈ హాస్పిటల్ పని చేస్తారు వేల వేలకు జీతాలు తీసుకొని ప్రజల జీవితాలతో మీరు ఆటలాడుతున్నారని చెప్పేసి సూపర్డెంట్ డాక్టర్ కిషోర్ పై మండి పడడం జరిగింది, వైద్యులపై చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నావ్ ప్రైవేట్ హాస్పిటల్లో నే వైద్యం చేసుకోండి ఇక్కడేం అవసరం రీజెన్ చేయి అని చెప్పేసి మండిపడడం జరిగింది. దీని విషయంలో అక్కడున్నటువంటి పేషెంట్లతో ఒక లెటర్ రాపించుకొని కలెక్టర్ దగ్గరికి వెళ్తానని చెప్పడం జరిగింది. ఈ చిన్నారి కాకుండా మారుమూల గ్రామాల నుండి వైద్యం కోసం ఎప్పుడు పడితే అప్పుడు హాస్పిటల్కి వస్తున్నటువంటి వారు ఉంటారు అలాంటి వారికి కూడా ఎలాంటి వైద్యం ఇందాక ఇబ్బందులు పడుతున్నటువంటి రోగులు ఎందరో ఉన్నారు ఏదో చిన్న పొరపాటు జరుగుతుంటాయిలే అనుకొని వదిలేశాం కానీ ఇంత దారుణంగా వైద్యం చేస్తున్నారని అనుకోలేదు, కానీ మిమ్ములను వదిలేదే లేదు ఎందుకంటే వేలకు వేలు జీతాలు తీసుకుంటూ ప్రజలకు వైద్యం చేయకుండా మీ ఇష్టానుసారంగా ఉంటున్నారని మండిపడ్డాడు.

## 'కాంగ్రెస్'ను గెలిపించాలని నాయకుల ప్రచారం

మల్కాజిగిరి, మే 6, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజక వర్గం ఇన్ ఛార్జీ,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు సోమ వారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్య ర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గౌతంనగర్ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయ కులు మోహన రాజు ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం జరిగింది.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ...సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనే ఆరు గ్యారెంటీ పథకాల లో 5 అమలు చేసిందని తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల వరకూ ఉచిత కరెంట్ ఇస్తుందన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికలలో ప్రజలు 'హస్తం' గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో టీజేఎస్ తెలంగాణ జన సమితి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ మారం లక్ష్మారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి పల్లి శ్రీనివాస్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్య దర్శి ఏర్పుల దయాకర్, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకు లు బోనగిరి పాండు, డివి జన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, పోచయ్య,అశోక్,ముత్యాలు, దాస్, మణి, సచిత్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఎమ్మెల్యే యెన్నం


మహబూబ్ నగర్ మే 6 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ఇల్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమ వారం మహబూబ్ నగర్ గ్రామీణ మండల పరిధిలోని చౌదర్ పల్లి లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మన పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నారని, మనకు కావల్సినంత అభివృద్ధిని వచ్చే ఐదు సంవత్సరాలలో చేసుకుందామని ఆయన అన్నారు. మహిళా సంఘాలకు కోటి రూపాయల వరకు రుణాలు ఇప్పించే విధంగా ప్రణాళికలు రూపొందించారు అని, మీరే కొందరికి ఉద్యోగాలు కల్పించే విధంగా మహిళా శక్తి ని తయారు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం లో మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి గా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం ఆలోచన చేసారని పేదరిక నిర్మూలనకు ఉపాధి హామీ పథకం ఎంతో తోడ్పడుతుంది అని భావించి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేశారని, ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నాలుగు వందల రూపాయలకు ఉపాధి హామీ పథకం అమలు చేస్తామని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వల్ల మనకు కలిగిన లాభం ఏమీలేదన్నారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి, ఉన్న ఉద్యోగాలు తొలగించిన మోడి ప్రభుత్వం మనకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు . పెట్రోల్ డీజిల్ ధరలను మార్కెట్ ధర కంటే ఎక్కువ ధరకు అమ్మి పేద మధ్యతరగతి ప్రజలను ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని, కార్పోరేట్ పెద్దలకు మాత్రం లక్షల కోట్ల రూపాయల మాఫి చేసిండు కాని దేశానికి అన్నం పెట్టే రైతన్నకు మాత్రం సున్నం పెట్టిండు అని ఆయన ఆరోపించారు. ప్రజలు కోరి తెచ్చుకున్న ప్రభుత్వం ప్రజల కష్టసుఖాలను తెలిసిన పార్టీగా రైతు రుణమాఫీ ని ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పంద్రాగస్టు లోగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. పేదల గురించి, పేదల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి వంశీ చంద్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, భీమయ్య, మల్లు



నర్సింహ్మారెడ్డి, శేఖర్ నాయక్, ధర్మపూర్ నర్సింహ్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అఖండ మెజారిటీతో వంశీచంద్ రెడ్డిని గెలిపించాలి యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ మే 6 ( ప్రజా జ్యోతి బ్యూరో )
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో వంశీచంద్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు. గతంలో సోనియాగాంధీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని, కానీ కేసిఆర్ చెప్పిన మాయ మాటలకు పేదలు అందరూ మోసపోయారని ఆయన తెలిపారు. కానీ




అన్నారు. మహబూబ్ నగర్ గ్రామీణ మండలం పరిధిలోని జమిస్తాపూర్ గ్రామంలో సోమ వారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మన మహబూబ్ నగర్ బిడ్డ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టామని మరి వారి గౌరవాన్ని పెంచే బాధ్యత మనదే అని, ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 13 నాడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పేదల కోసమే పుట్టిన పార్టీ వారి కష్టాలను తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అందుకే పేదల కోసం ఇండ్లు లేని నిరుపేదలకు సంవత్సరానికి 4 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత నాదే అని అన్నారు. రేషన్ కార్డు లేనివారికి ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తామని, పెన్షన్ రాలేని వారికి కూడా ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతిగా ఉంటుంది కాబట్టి పంద్రాగస్టు లోగా రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నాం అని, అలాగే ఉచిత విద్యుత్ తదతర సంక్షేమ పథకాలు ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తాం అని ఆయన తెలిపారు.
బిజెపి పాలనలో ధరలు ఆకాశాన్ని తాకినాయని, పేదవాడు కడు పేదవాడి గా మారిపోయాడు అని, 400 ఉన్న సిలిండర్ 1200 లకు పెంచారని, పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి ధరలు పెరుగుదలకు బీజం వేశారని ఆయన ఆరోపించారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలు రెండు కూడా తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేశారని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా బిజెపి ఇవ్వలేదని, బిఆర్ఎస్ పార్టీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిధులు కేటాయించలేదని కానీ, కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. కాబట్టి మనం పాలమూరు అభివృద్ధి చేసుకోవాలంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మల్లు నర్సింహ్మారెడ్డి, శేఖర్ నాయక్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, జె. సురేందర్, ఎన్ బాలయ్య, వెంకటయ్య, రామచంద్రయ్య, మాజి ఎంపిపి సావిత్రి, రఘు, సత్యనారాయణ , శివ ప్రసాద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ దేవరి మల్లప్ప

### దేవరి మల్లప్పకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 06 (ప్రజా జ్యోతి):
మక్తల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పోషన్ ఛైర్మెన్ దేవరి మల్లప్ప బీఆర్ఎస్ పార్టీ గుడ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరియు మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుడు,మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి దేవరి మల్లప్పకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా దేవరి మల్లప్ప మాట్లాడుతూ ఏళ్ల తరబడి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేపట్టామని బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కూడా తనకు న్యాయం జరగలేదని బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు కేసీఆర్ పార్టీని ఒక ప్రైవేట్ వాణిజ్య సంస్థగా నిర్వహిస్తున్నారని బీసీ లంటే చిన్నచూపని బీసీలపై చిత్తశుద్ధి లేదని తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి చెందలేదన్నారు కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చి ప్రస్తుతం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని



అంతేకాకుండా మహబూబ్ నగర్ పార్లమెంట్ అధికారంలో వచ్చేనా కొద్ది రోజులకే ముంపుకు గురైన వారికి న్యాయం జరిగేలా పెండింగ్ బిల్లులను మంజూరు చేయడం ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాననడం కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి అందుకే ఆ అభివృద్ధిలో నేను కూడా భాగమవాలన్న అవ్వాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపుకు అందరితో కలిసి పని చేస్తానని తెలిపారు.
కార్యక్రమంలో మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు బద్మిని శివకుమార్,గట్టు తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలంధర్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి,గోపాలరెడ్డి, ఏ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరిలో బీజేపీ జెండా ఎగురవేస్తాం -కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

మౌలాలి, మే 6, (ప్రజా జ్యోతి) :
దేశమంతా బీజేపీ పవనాలు బలంగా వీస్తున్నాయని నరేంద్ర మోదీ నామ జపం, ప్రజల అందరి మద్దతుతో ఈ సా రి మల్కాజిగిరి గడ్డపై బీజేపీ జెండా ఎగుర వేస్తా మని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం రాత్రి మల్కాజిగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా ఎంజే కాలనీలో నిర్వహిం చిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఆమె ముఖ్య అతిథి గా హాజరైనారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ...ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మల్కాజిగిరిలో 'బీజేపీ' ని గెలిపించుకుంటే ఆయా అభివృద్ధి, సంక్షేమ పథ కాల ఫలాలన్నీ 'ఈటల రాజేందర్' అన్న ద్వారా మీ అందరికీ చేరతాయని చెప్పారు.ఈ ఎన్నికల్లో ప్రజలందరూ 'కమలం పువ్వు' గుర్తుకు ఓటు వేయాలని ఆమె అభ్య ర్థించారు. కేంద్ర ప్రభుత్వం అందచేసిన నిధుల సహ కారంతోనే




తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి పనులు చేప ట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ లు చెప్పే మాయమాటలు నమ్మి మోస పోవద్దని సూచించారు. మల్కాజిగిరి సమగ్రాభివృద్ధి కోసం కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని ఆమె కోరారు. బిజెపి ఇంచార్జి ప్రసాద్ చౌదరి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రవచనకర్త సూర్యనారా యణ మూర్తి,ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకులు వాసుదేవరావు,మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అని పెద్ది సాయిబాబు, ప్రచార కమిటీ చైర్మన్ లింగారా వు, మల్కాజిగిరి సీనియ ర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, వెంక టేష్ నేత, భరత్ భూషణ్ యాదవ్, భాను, బబిత, లలిత, శివగౌడ్,ఎం జె కాలనీ సెక్రెటరీ సి బి సింగ్, యోగా గురువు దేవేందర్ తో పాటు ఎం జె కాలనీ, గాయత్రి నగర్ కాలనీ, పరిసర ప్రాంత కాలనీల వాసులు, ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## రాబోయే అయిదేళ్లు మనవే

- పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలి
- మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర శక్తి కేంద్రాల ఇంచార్జ్ లు, ముఖ్య నాయకుల కీలక సమావేశం

మహబూబ్ నగర్ మే 6 ( ప్రజా జ్యోతి బ్యూరో )
రాబోయే అయిదేళ్లు మనవెనని పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలి క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు అంతా చొరవ తీసుకొని



పని చేయాలని బీజేపీ జాతీయ సంఘటన కార్యదర్శి బీ ఎల్ సంతోష్, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ సెంటర్లో మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర శక్తి కేంద్రాల ఇంచార్జ్ లు, ముఖ్య నాయకుల కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న బిజెపి వేవ్ ను, ప్రజల్లో ఉన్న ఓటు బ్యాంకును కాపాడుకోవాలని పార్టీ కార్యకర్తలకు సంతోష్ దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో శక్తి కేంద్రాల పరిధిలో ప్రతి ఒక్కరిని కలవాలి ఓట్లు అభ్యర్తించాలని పిలుపునిచ్చారు.

## కేసిఆర్ సంక్షేమ పథకాలు పొందని ఇల్లు లేవు

- రాజకీయాలు చేసేందుకు రాలేదు సేవ చేసేందుకు వచ్చా
- కష్టకాలంలో పార్టీని వీడే వాన్ని కాదు

మహబూబ్ నగర్ మే 6 ( ప్రజా జ్యోతి బ్యూరో )
బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పరిపాలనలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని



పాలమూరు ఎంపీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా
జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్స్ విస్తృతసాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల కోసం పదవులు ఆశించి రాలేదని ప్రజలకు సేవ చేసే ఉద్దేశంతోనే వచ్చానని పార్టీ కష్టకాలంలో తల్లి లాంటి పార్టీని విడిచేవాణ్ణి కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో కష్టాలు తప్ప మరి ఏమి లేవని నాలుగు నెలల పాలనలోని కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు చిదరించుకుంటున్నారన్నారు. ఎమ్మెస్న ఫార్మా కంపెనీ ద్వారా వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితాల్లో వెలుగును నింపామని పాలమూరు ఎంపీగా ప్రజలకు సేవ చేశానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ అడ్వకేట్లు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల తరువాత ఆరు గ్యారెంటీ పథకాలు అమలు : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మే 6, (ప్రజాజ్యోతి): ఎన్నికల తరువాత ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభు



త్వం అమలు చేస్తుందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అన్నారు. సోమ వారం ఆయన, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరి ధిలోని కస్తూర్బా నగ ర్, జవహర్ నగర్ ఏరియా లలో కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచా రం నిర్వహించారు.ఇం దులో భాగంగా ఆయ న ఇంటింటికి వెళ్లి, చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, బి కే, శ్రీనివాస్,సత్యమూర్తి,బాబు,సత్యనారాయణ, బ్రమ్మయ్య,వెంకు,జలంధర్ రెడ్డి, రత్నభూషణ్ రావు, కృష్ణంరాజు,బ్రమ్మచారి,శంకర్ రావు,శ్యామ్ రావు, గద్వాల జ్యోతి,పద్మ, ఉపేందర్, కిషోర్,రాము, తదితరులు పాల్గొన్నారు

## బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి బ్యూరో మే 6 (ప్రజా జ్యోతి)** బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పి ప్రజల నుండి 12 ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు పోలీసు స్టేషన్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ బిజెపిలో చేరిక

* కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**భూపాలపల్లి బ్యూరో మే 6 (ప్రజా జ్యోతి):** మహాదేవపూర్ మండల బి ఆర్ ఎస్ మాజీ ఎంపీటీసీ చాగర్ల రవీందర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జనగామ పోశం,తోట వెంకన్న తో పాటు పలువురు చల్లా నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.అనంతరం మాజి ఏం పి టీ సి .చగర్ల రవీందర్ మాట్లాడుతు గోమాస శ్రీనివాస్ గెలుపు కోసం మేమంతా కలిసి కట్టుగా పని చేసి గెలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్య ప్రకాష్, నియోజకవర్గ కన్వీనర్ మల్క మోహన్ రావు,మహాదేవపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మాజీ సర్పంచ్ కల్వచర్ల రాజు, క్రాంతి,బీజేపీ యూత్ అధ్యక్షులు మనోజ్, ఐలయ్య యాదవ్, బీజేపీ నాయకులు ఉన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఎల్కతుర్తి, మే6 (ప్రజా జ్యోతి):** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో సాతూరి. శంకర్ తండ్రి, చింతల పల్లి గ్రామంలో వలిపాష తండ్రి పక్కిర్ మహమ్మద్, లొల్లెటీ రమేష్, గోపాల్ పూర్ గ్రామంలో బుర్ర రాజేష్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని సోమవారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు.మండలంలోని దామెరగ్రామంలో భీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మైపాల్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగ వారి నివాసానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని పరామర్శించారు. కోతుల నడుమ గ్రామంలో మాట్ల రమేష్ కి బైపాస్ ఆపరేషన్ కాగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్,ఎంపీటీసీ కడారి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునగాల శేషు, సీనియర్ నాయకులు యేల్తురి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల ఔదార్యం

-౨౦వేల ఆర్థిక సహాయం

**మొగుళ్లపల్లి,ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన కామారపు శ్రీనివాస్ తల్లి జయమ్మ ఇటీవల మృతి చెందింది. కష్టాల్లో ఉన్న స్నేహితుడిని ఆదుకోవాలనే సంకల్పంతో 2000-2001వ సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు రూ.20 వేల రూపాయలను జమ చేసి సోమవారం వారం రోజున స్నేహితుడైన కామారపు శ్రీనివాస్ కు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో 2000-2001 బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులు గాజుల ప్రతాప్ గౌడ్, మచ్చ శ్రీధర్, గాజుల కుమార స్వామి, అనుముల ధనలక్ష్మి, పిన్నింటి రజిత, జ్యోతిరాణి, దేశిని శ్రీలత, వసంతలు ఉన్నారు.



# బీర్లు నో స్టాక్..

★అడుగుతే ప్రభుత్వంపై నెట్టివేస్తున్న వైన్స్ యజమానులు ★బీర్లు లేక ఇబ్బంది పడుతున్న మందుబాబులు




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని వైన్స్ షాపులలో గత కొన్ని రోజులుగా చల్లని బీర్లు అందుబాటులో లేక పోవడంతో మందు బాబులు ఇబ్బందులు పడుతున్నారు. ఓవైపు ఎండ వేడిమిని తట్టుకోలేక చల్లగా బీర్లు తాగుదామని వెళితే ఎప్పుడులేని విధంగా వైన్స్ షాపుల ముందు బీర్లు నో స్టాక్ బోర్డు కనబడుతుంది. ఇదిలా ఉండగా వైన్స్ షాపులలో లేని బీర్లు కొన్ని బెల్ట్ షాపులలో లభ్యం అవుతున్నట్లు సమాచారం. ఎల క్షన్ కోడ్ లో బెల్ట్ షాపులలో మద్యం,బీర్లు అమ్మకాలు కొన సాగించకూడదు.ఎలక్షన్ కోడ్ ను ఉల్లగించి బెల్ట్ షాపులకు బీర్లను,మద్యం సరఫరా చేస్తున్నా.. వైన్స్ షాపులపై సం బంధిత ఎక్సైజ్ శాఖ నిఘా వేయడం లేదు. వైన్స్ షాపుల యజమానులు సిండికేట్ గా ఏర్పడి అదనపు ధరలకు బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ వైన్స్ షాపులకు వచ్చే వారికి బీర్లు లేవని చెబుతూ ఎగనామం పెడుతున్నారు. బెల్ట్ షాపుల ద్వారా వచ్చే అదనపు ఆదాయంపై కన్ను వేసిన వైన్ షాపు ల యజమానులు ముందుగా బెల్ట్ షాపులకు మాత్రమే సప్లై చేస్తున్నారు.ఇంత జరుగుతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదని మందుబాబులు ఆరో పిస్తున్నారు.ఈ విషయమై ములుగు జిల్లా కేంద్రంలోని రెడ్డి వైన్స్ వారిని వివరణ కోరగా మేము ప్రభుత్వం వద్ద బీర్ల కోసం పెట్టే ఇండెంట్ కంటే చాలా తక్కువ స్టాక్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కేవలం రెండు మూడు పెట్టల బీర్లు మాత్రమే ఇస్తు న్నారని, దీంతో వెంటనే స్టాక్ అయిపో తుం దని తెలిపారు. మేమే ప్రభుత్వాన్ని బీర్లు కా వాలని అ డుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారు లు స్పందించి వైన్స్ షాపులలో బీర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మందుబాబులు కోరుతున్నారు.

## పొరపాట్లకు తావు లేకుండా కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

* పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్



**భూపాల్ పల్లి బ్యూరో మే 6 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సింగరేణి మినీ ఫంక్షన్ హల్లో కొనసాగుతున్న ఈ వి ఎమ్, వివి ప్యాట్ ల కమిషనింగ్ రెండో రోజు కమిషనింగ్ ప్రక్రియను, జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బాలెట్ పోలింగ్ కేంద్రాన్ని వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకు రాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో 317 పోలింగ్ కేంద్రాలున్నాయని అన్నారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గంలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున మూడు బాలెట్ యూనిట్లు వినియోగించాయాల్సి ఉన్నట్లు తెలిపారు. మొత్తం ఈ ఎన్నికల ప్రక్రియకు 1236 బాలెట్ యూనిట్లు, 412 కంట్రోల్ యూనిట్లు, 412 వివి ప్యాట్ లు కమిషనింగ్ ప్రక్రియ పగడ్బందిగా చేపట్టినట్లు తెలిపారు. కమిషనింగ్ ప్రక్రియలో ఏ చిన్న పొరపాటు జరుగకుండా తగు జాగ్రత్తలు చేపటామని, కమిషనింగ్ ప్రక్రియకు 30 సెక్టార్లుగా విభజించి టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి 10 టేబుల్స్ పరిశీలనకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా మాట్లాడుతూ 8వ తేదీ వరకు పోస్టల్ బాలెట్ వినియోగానికి అవకాశం ఉందని తెలిపారు. 7, 8 తేదీలు అనగా రెండు రోజులు మాత్రమే సమయం ఉన్నందున పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగానికి సమయం ఉందని అన్నారు. పోలింగ్ బూత్ లో ఓటరు ధృవీకరణ చేయాల్సి ఉన్నందున గెజిటెడ్ అధికారులను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణ రావు, ఆర్డిఓ, సహాయ రిటర్నింగ్ అధికారి మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి




* ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్,

**శాయంపేట ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ ఏకాదశ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ నెల 10 నుండి 13 వరకు నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్ కోరారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల కరపత్రాలను చైర్మన్ సూర్య ప్రకాష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శాయంపేట గ్రామం నందు శివ కేశవుల ప్రతిష్ట జరిగిన సంవత్సరంలోపు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు, ఆగమ శాస్త్ర పద్ధతిని అనుసరించి కర్షనాది ప్రతిష్టాంతం ఉత్సవాంతం అను ప్రమాణం మేరకు ప్రతిష్ట జరిగి దశమ సంవత్సరాలు అవుతున్న సందర్భంలో వైశాఖ శుద్ధ తదియ శుక్రవారం ఈ నెల 10 నుండి 13 వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఉత్సవ కార్యక్రమాలు ఈనెల 10న అంకురార్పణ, 11న గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విగ్వరణం, అగ్నిస్థాపన, బేరీతాడనం, ధ్వజారోహణం, మండల దేవతాపూజనం, ఎదుర్కోలు, 12న పంచామృత అభిషేకా లు, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, పర్వత వర్ధిని సమేత శివ మార్కండేయ స్వామి కళ్యాణ మహోత్స వాలు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13న షష్టి సుదర్శన హోమం, చండీ హోమం, పూర్ణాహుతి, ధ్వజవరోహణం, ఉత్సవ పరిసమాప్తి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, వెంకటేశ్వర్లు, వనం సదానందం, బాల్ని తిలక్ బాబు, బాసాని బాలకృష్ణ, మల్లికార్జున్, మామిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంపీటీసీలు



**శాయంపేట ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని పెద్దకోడపాక, గట్లకానిపర్తి ఎంపిటిసిలు వావిలాల వేణుగోపాల ప్రసాద్, బత్తిని రజని, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, రైతు కోఆర్డినేటర్ బత్తిని సత్యనారాయణ, మాజీ ఎంపిటిసిలు మంద ప్రభాకర్, చింతల భాస్కర్, వినుకొండ శంకరాచారి, నాయకులు మారపల్లి రంగు బాబు, ధైనంపల్లి పాపయ్య తో పాటు మరి కొంత మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే జివి స్సార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పాత, కొత్త నాయకులు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు మారపల్లి రవీందర్, చింతల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను బాధితులను ఆదుకుంటాం



* ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**కొడకండ్ల / జనగామ, మే 06 (ప్రజాజ్యోతి) :** అకాల వర్షంతో నష్టపోయిన రైతులను, బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బాధితులకు భరోసా కల్పించారు. మండలంలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి నష్టపోయిన గ్రామాలలో రైతులు, ఇండ్లు దెబ్బతిన్న బాధితులను సోమవారం ఉదయం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కలసి జరిగిన నష్టాలను పరిశీలించారు. దెబ్బతిన్న పెంకుటిండ్లు, పూరిండ్లను పరిశీలించారు. నేలరాలిన మామిడి కాయలను, దెబ్బతిన్న మామిడి తోటలను పరిశీలించారు. నష్టపోయిన బాధితులను ఓదార్చారు. ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులతో సంప్రదించి పంట నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. వర్ష నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, మసురం రవీందర్, చందూలాల్, యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, రోజా నాయక్, దేవస్థానం డైరెక్టర్ ఐత రాజు, అందె శ్రీ వర్ణ, నరసింహ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి, జగన్ రెడ్డి, వెంగళరావు, దేశ గాని నాగరాజు, రాము నాయక్, రాములు నాయక్, శ్రీవాణి, రాగ్య నాయక్, రాజు, యాకూ మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలన్నీ నీటి మూటలే

* మాయ మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం
* పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పని గోవిందా
* మానుకోట గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం.
* మాలోత్ కవిత గెలుపు కోరుతూ మాజీ ఎమ్మెల్యే ప్రచారం



**కేసముద్రం, మే 06( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ హామీలను నీటి మూటలే అని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కవిత గెలుపు కోరుతూ సోమవారం కేసముద్రం స్టేషన్ లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలో కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పని గోవిందా అని.. ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మానుకోట గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు తథ్యమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని- దుర్గేష్, మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, గణపురపు రమేష్, బానోత్ వెంకన్న నాయక్, రేణిగుంట్ల సుధాకర్, గుంజపొడుగు కొమ్మన్న, తరాల వెంకన్న ,నర్సింగ్ వెంకన్న, మిట్టగడుపుల మహేందర్ ,గొట్టం లక్ష్మణ్, గొట్టం సుభాష్ ,రాపోలు శ్రీను గుల్లపల్లి రాజేష్, లలిత, మాలోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టీఎంహెచ్ పీఎస్ యూత్ అధ్యక్షుడిగా మదార్ పాషా



**కేసముద్రం, మే 06(ప్రజా జ్యోతి):** కేసముద్రం స్టేషన్ కు చెందిన మహమ్మద్ మదార్ పాషాను తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి కేసముద్రం మండల యూత్ ప్రెసిడెంట్ గా ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ అజీమ్ సోమవారం నియమించారు. ఈ మేరకు కేసముద్రంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మదర్ పాషా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా టీఎంహెచ్పిఎస్ సోషల్ మీడియా చైర్మన్ షేక్ షాహిద్, మహమ్మద్ సాజిద్ పాల్గొన్నారు.

## పిడుగుపాటు బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



**మరిపెడ,మే06 (ప్రజా జ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ఆదివారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షంతో మరిపెడ గ్రామంలోని షేక్ ఉస్మాన్ ఇంటిపై పిడుగు పడింది. ఈ ప్రమాదంలో ఇంట్లోని గృహోపకరణాలు కాలిపోగా,ఉస్మాన్ భార్య పిల్లలకు స్వల్ప గాయలైయ్యాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా. జాతోత్ రాంచంద్రు నాయక్ సోమవారం బాధితుడి ఇంటికి చేరుకుని పరామర్శించారు. ఇంటిని పరిశీలించి వస్తు నష్టం జరగడంతో బాధితులను ఆదుకోవాలని స్థానిక తహశీల్దార్ కు రిఫర్ చేశారు. తక్షణ సాయంగా బాధిత కుటుంబానికి రూ. 2500 అందించారు. ఆయన వెంట టౌన్ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, ఎస్సి సెల్ అధ్యక్షుడు రవికాంత్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, అజీజ్, అఫ్సర్, సత్తార్, పట్టణ నాయకులు ముదిరెడ్డి లక్ష్మిరెడ్డి, కుడితి వెంకట్ రెడ్డి, కుడితి నర్సింహ రెడ్డి, సంతోష్, దేవరశెట్టి లక్ష్మీ నారాయణ, బాషిపంగు ఉపేందర్, రామస్వామి, పరశురాములు, వెంకన్న, సైదులు, వికాస్, లక్ష్మయ్య, తదితరులున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**కేసముద్రం, మే 06 (ప్రజా జ్యోతి ):** కేసముద్రం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బి.కళావతి భాయి అకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు పిహెచ్సి లోని రికార్డులను రిపోర్టులను పరిశీలించి ప్రతిరోజు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు తగిన వైద్యము అందించాలని సలహాలు తెలియజేశారు. వేసవికాలం దృష్ట్యా కావాల్సిన మందులు ఓవరెస్ అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా ఆదేశించారు. కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని 108( అంబులెన్స్) వాహనం తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించి స్టాప్ కి తగిన సూచనలు తెలిపారు.

## పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించండి

**:-మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి**

మునగాల మే 6 (ప్రజా జ్యోతి):- మునగాల మండలంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మునగాల మండలంలోని ఈదుల వాగు తండా గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి



దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఈదుల వాగు తండా నేలమర్రి వెంకటరాంపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశంలోని 545 పార్లమెంటు స్థానాలలో నల్లగొండ జిల్లా అభ్యర్థి రఘువీరా రెడ్డికి అధిక మెజార్టీ తీసుకువచ్చి పార్లమెంటులో నల్లగొండ జిల్లాకు ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగేలా చూడాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాడు శ్రీనివాస్ వైసీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య జిల్లా కార్యదర్శి ఎలక నరేందర్ రెడ్డి కిసాన్ సెల్లు అధ్యక్షులు అశోక్ ఐఎన్టీయూసీ డివిజన్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ అధికార ప్రతినిధి వేణి పల్లి వీరబాబు మునగాల మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు నేలమర్రి గ్రామ అధ్యక్షుడు సతీష్ రెడ్డి వెంకట్రాంపురం గ్రామ అధ్యక్షుడు కేత రమేష్ గూడెం గ్రామ అధ్యక్షుడు కాల సామేల్ నాగరాజు సోంపంగు గోపి మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు..

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల ను గెలిపించండి

భువనగిరి,మే 6 (ప్రజాజ్యోతి) ఇచ్చిన మాటకు కట్టుబడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని,ఆదరించి భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని బర్రె జహంగీర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు.సోమవారం భువనగిరి పట్టణంలోని వివిధ బూత్ల(65,90,91,86)జంఖన్ గూడెం,రాజేందర్ నగర్, ఇందిరానగర్,కామునికంత, ఓల్డ్ రాంనగర్ లలో కాంగ్రెస్



పార్టీ అందించిన గ్యారెంటీ పథకాలతో పాటు ఇటీవల కేంద్రంలో,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అమలు చేస్తున్న పథకాలు మరియు వెంటనే ఇటీవల జాతీయ కాంగ్రెస్, ప్రకటించిన గ్యారంటీ పథకాల గురించి ఇంటింటా ప్రచారం నిర్వ హించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అధికారంలోకి వచ్చిన 100,రోజుల్లో ప్రతి అర్హులైన లబ్ధిదారులందరికీ ఆరు గ్యారంటీ హామీల్లో ఐదు హామీలను గృహజ్యోతి, రైతు భరోసా,ఆరోగ్య జ్యోతి, గృహ లక్ష్మీ, లాంటి పథకాలను అమలు చేసి మిగిలిన రుణ మాఫీ తోపాటు ఇతర పథకాలు అమలు చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం గ్యారంటీ కార్డులను రాసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఉడత రమేష్,సిరిపంగ నాగరాజు కూర శివ,గోపే శివ,ఉట్కూరి భరత్ గౌడ్,కూర నాగేందర్, సిరిపంగ,ఆంజ నేయులు, కుర్మ సుధాకర్,బత్తుల బాబు తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహిం చడం జరిగింది.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పకడ్బంది భద్రతా చర్యలు

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పైన ప్రత్యేక దృష్టి**

నల్లగొండ మే 06(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఏడు కంపెనీల కేంద్ర బలగాలు, 2600 మంది జిల్లా సిబ్బందితో ఎన్నికల నిర్వహణ పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతి యుతంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1677 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటిలో 313 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నాయని అన్నారు. సమస్యాత్మక గ్రామాలను సిబ్బంది విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టి సారిస్తు ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లా పోలీసు సిబ్బంది,కేంద్ర సాయుధ బలగాలు కలిసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజల్లో భరోసా కల్పిస్తూ ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ చైతన్యం




కల్పిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద 7 కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

# నియోజకవర్గాల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

**కాంగ్రెస్ పార్టీలో చేరిన బండ రామరం మాజీ సర్పంచ్**

తుంగతుర్తి మే 6 (ప్రజా జ్యోతి) నియోజకవర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు.మండల పరిధిలోని బండరామారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ ఉప్పునూతల ప్రణీత జయచందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రేగటి రవి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను, గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం తో పాటు తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. యువతను రెచ్చగొట్టి మత రాజకీయాలను చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు గ్రామ నాయకులతో కలిసి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మడ్డి కృష్ణమూర్తి, నల్లు రామచంద్రారెడ్డి, రుద్ర రామచంద్రు, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,రేగటి వెంకటేష్, రేగటి నరేష్, గుండగాని మహేందర్, ఆకారపు రామయ్య, నరసయ్య ఉప్పలయ్య పొడేటి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



# దుష్ట బీజేపీ పాలనను గద్దె దించి.. కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

**రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ ను ఇంటికి పంపించాలి**

**ఎస్సీ సెల్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**

తుంగతుర్తి మే 6 (ప్రజా జ్యోతి) గత పదేళ్లుగా ప్రజలను దోచుకున్న దుష్ట బీజేపీ పాలనను గద్దెదించడం తొ పాటు రాష్ట్రాన్ని అప్పుల గొప్పగా మార్చిన బీఆర్ఎస్ ను ఇంటికి పంపించి దళిత జాతి శ్రేయస్సును కోరే కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు తప్పట్ల శంకర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఎస్సీ సెల్ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో స్థానిక నాయకుల తో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో మందుల సామెల్ ను గెలిపించుకున్న మాదిరిగానే ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అంతకంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించుకోవడానికి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చేయి గుర్తుకు ఓటు వేసి చామలను



గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ గత 70 ఏళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని పథకాలను నాశనం చేసి దేశాన్ని దివాలా తీసిన బీజేపీ దుష్టపాలనను అంతమొందించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, పోలేపాక అంజయ్య, బొంకూరి జలంధర్,మంగళపల్లి నాగరాజు, కాసర్ల చంద్రయ్య, కాసర్ల వెంకన్న, పద్మ ,మంగమ్మ,తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో కాడి ఎద్దు మృతి

నాగారం మే 06 ప్రజా జ్యోతి. పిడుగుపాటుతో కాడి ఎద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సానికులు గ్రామస్తులు



తెలిపిన ప్రకారం షీలా శ్రీశైలం రోజువారి లాగానే వ్యవసాయ క్షేత్రంలో పశు వులు వేస్తుండగా ఒక్కసారిగా ఈదురుగాళ్లు వర్షం రావడంతో, ఒక్కసారిగా ఎద్దు పై పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందింది. అరక ఎద్దు చనిపోవడంతో రైతు కన్నీరు మున్నేరుగా విలపించారు. ఎద్దు విలువ సుమారు 80000 ఉంటుందని రైతు వాపోయారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని అన్నారు.

# జహంగీర్ కు కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు

**-పాలడుగు నాగార్జున కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

నాంపల్లి, మే 06(ప్రజా జ్యోతి): భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో సిపిఎం



పార్లమెంటు అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ కు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున తెలిపారు. సోమవారం నాంపల్లి మండలం మేళ్లవాయి గ్రామంలో ప్రచారంలో పాల్గొని కెవిపిఎస్ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ మోడీ పదేళ్ల కాలంలో బూటకపు వాగ్దానాలు చేసి ప్రజలపై మోయరాన్ని భారాలు మోపిందని దళితులు గిరిజనులు ఆదివాసీల పైన ఉక్కు పాదం మోపిందని దళిత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అత్యాచారాలు జరిపిన వారికి దండలేసే సంస్కృతి కాషాయం ఒకలకే చెల్లిందని అన్నారు. అవకాశవాద పార్టీలైన బిజెపి, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను ఓడించి సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కెవిపిఎస్ కోరుతుందని తెలిపారు. రాష్ట్రంలో సామాజిక అంశాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిందని దళితుల పక్షాన నికరమైన పోరాటాలు నిర్వహించే సామాజిక అంశాలకు సిపిఎం సంపూర్ణ మద్దతుగా ఉండి మద్దతు తెలిపిందని తెలియజేశారు రాష్ట్రంలో అంటరానితనము కుల నిర్మూలన కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని ఈ ఎన్నికల్లో భారత రాజ్యాంగాన్ని తొలగించే కుట్రల నుండి తిప్పికొట్టాలని అంటే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు అనివార్యమని అన్నారు. ఉపాధి కూలీలకు మాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పేదలకు మేలు చేసిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పార్టీ శంకర్ కెవిపిఎస్ నాయకులు కొమ్ము వెంకన్న గ్రామ కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య కొమ్ము ముఖేష్ పర్వతాలు రాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నకు మాటిచ్చాం... కిరణ్ అన్నను గెలిపిస్తాం

**-బూతుల వారిగా ప్రతి కార్యకర్త పోటీతత్వంతో పనిచేయాలి**

నాంపల్లి, మే,06(ప్రజాజ్యోతి): మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్లో బూతుల వారి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, టీపీసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత మాట్లాడుతూ..



ప్రతి ఒక్క కార్యకర్త పోటీతత్వంతో, నిరంతరం కృషి చేసి, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అంటే పేదల పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజన్నకు మాటిచ్చాం.. కిరణ్ అన్నని గెలిపిస్తామని ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న కామ్రేడ్ ఎండి. జహంగీర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని

**సిపిఎం జాతీయ నాయకులు సాయిబాబా**

భువనగిరి,మే 6 (ప్రజాజ్యోతి) భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం,లౌకిక రాజ్యాంగ హక్కుల కోసం,సామాజిక న్యాయం కోసం,దేశ ఆర్థిక స్వావలంబన కోసం జరిగే కీలకమైన ఎన్నికల్లో ప్రజలు బిజెపి ఓడించి సిపిఎం ను గెలిపిం చాలని సిపిఎం జాతీయ నాయకులు,సాయిబాబా పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక సుందరయ్య భవన్ , భువనగిరిలో భువనగిరి నియోజకవర్గ బాధ్యుల సమావేశం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సాయిబాబా హాజరై మాట్లాడుతూ,ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచి 20 కోట్ల నిరుద్యోగాన్ని బిజెపి పెంచిందని ఘాటుగా విమర్శించారు.మోడీ సర్కార్ మల్లి గ్యారెంటీ అని ఈ ఎన్నికల్లో బోగస్ ప్రచారం నిర్వహించడాన్ని నిరసించారు. నరేంద్ర మోడీ పరిపాలన విధ్వంసకర పాలనగాసాగిందని అందుకే ప్రజా సమస్యల గురించి ప్రస్తావన లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టిం చేందుకు కుల,మత,ప్రాంతీయ వైశాల్యాలను రెచ్చగొడుతూ మరోసారి అధికారానికి రావాలని చూస్తున్నారు ప్రజలు గత పది సంవత్సరాలు బిజెపి అప్రజా స్వామిక పరిపాలనతో విసుగు చెంది ఓట్లువేయడానికి కూడా ముందుకు రావడం లేదని దీనికి బిజెపి దుర్మార్గ పాలని ప్రధాన కారణమని విమర్శించారు.మూడోసారి హ్యాట్రిక్ కోసం ప్రచారం చేస్తున్న బిజెపి అభ్యర్థుల్ని అడు గడుగునా ప్రజలు నిల దీస్తున్నారని బిజెపి ఓటమి ఇప్పటికే కాయమైందని రాబోయే ఐదు దశల ఎన్నికల్లో ప్రజా తీర్పు విలక్షణంగా ఉండబోతుందని అన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని సిపిఎం అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై



ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటెష్, కొండమడుగు నర్సింహ,రాష్ట్ర నాయకులు మూడు శోభన్ నాయక్,ఆశలత,మాధవి, రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,దాసరి పాండు,జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మాయ కృష్ణ ,పగిళ్ల లింగారెడ్డి , ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,సిపిఎం నాయకులు పల్లెర్ల అంజయ్య, ప్రసాదం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

మునగాల మే 6 (ప్రజా జ్యోతి):బీ మునగాల మండల కేంద్రంలోని చెరువు మట్టిని ఉపాధి హామీ పథకంలో భాగంగా సన్న చిన్న కారు రైతులకు పొలాలకు తరలిస్తున్నారు.

20 ట్రాక్టర్ల సహాయంతో సారవంతమైన ఒండ్రు మట్టిని వ్యవసాయ పొలాలకు గత మూడు రోజులుగా తోలకం చేపడుతున్నట్లు ఈ పనుల్లో మునగాల గ్రామానికి చెందిన 370 మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్ నారగాని కృష్ణవేణి తెలిపారు. ఈ ఉపాధి హామీ పథకం కింద చేసే పని ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై 11 గంటలకు ముగుస్తున్నదని ఎండ ఉన్న కారణంగా గ్రామపంచాయతీ వారు టెంటును మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నారని, ఈ ఉపాధి హామీ పని మరో 10 రోజులు మట్టితోలకం చేపడతామని చెరువు మట్టి కావాల్సిన రైతులు తమ ఉపాధి హామీ పాస్ బుక్ పట్టాదారు పాస్ బుక్ జిరాక్సులు ప్రతులు అందజేయాలని ఆమె తెలిపారు.

## చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తాం, మహిళలకు డ్వాక్ర రుణాలు మాఫీ చేస్తాం

- ఇచ్చిన మాటను తప్పం - ఐదు హామీలను అమలు చేశాం
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి - ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి



**రెంజల్ ప్రజా జ్యోతి మే 06 :** రైతుల సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని బోధన్ నియోజకవర్గ రైతుల సంక్షేమం కోసం చక్కెర కర్మాగారాన్ని తెరిపిస్తామని, అధికారం కు రాగాని మహిళలకు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిలు అన్నారు. రెంజల్ మండలంలోని సాటపూర్ చౌరస్తాలో సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో ను ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా సమావేశంలో మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం వారి ఆర్థిక అభివృద్ధి కొరకు బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించి తీరుతామని హామీ ఇచ్చారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీ భారీ మెజార్టీతో గెలిపిస్తే, రాష్ట్ర అధికారంతోపాటు, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధి జరగడం చెందుతుందన్నారు. గత ఐదేళ్లలో బిజెపి ఎంపీ ఇప్పటివరకు నిజామాబాద్ జిల్లాలో కానీ బోధన్ నియోజకవర్గంలో కానీ పర్యటించిన దాఖలు లేవని నిజామాబాద్ అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉపాధిని కూలీలకు 400 రూపాయలను ఇవ్వడం జరుగుతుందని, ఆగస్టు 15 వరకు రాష్ట్రంలోని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారని అన్నారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి ఒకటే రాష్ట్రాన్ని- దేశాన్ని సర్వనాశనం చేశాయని, దేశ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి, ఎంపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్ ఎల్ రాజు, మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్ కాంగ్రెస్ రాష్ట్ర, మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, ఎంపీటీసీ స్వప్న, జిల్లా నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, జావిద్, ధనుంజయ్, సాయ రెడ్డి, సాయిబాబా గౌడ్, గంగకృష్ణ, గయసుద్దీన్, రాములు, ఇంద్రారెడ్డి, లచ్చవార్ నితిన్, ఒడ్డెన్న మోహన్,నరసయ్య, సురేష్, సాయ గౌడ్, శేఖర్, వెంకట్, శ్రీనివాస్, వేణు, సాయినాథ్, సురేష్, మల్లేష్, సాయిలు, రాకేష్, కృష్ణ, కిరణ్, పోచయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, సాయిలు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ గోరా కుంబార్ మహరాజ్ వార్షికోత్సవం



**కోటగిరి, మే 6, ప్రజా జ్యోతి.** పోతంగల్ మండల కేంద్రంలో సంత్ గోరా కుంబార్ మహరాజ్ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ విఠల్ రుక్మిణి మందిరం వద్ద కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖండ హరినామ సప్తహ కార్యక్రమం లో భాగంగా ఆదివారం శ్రీ విఠల్ రుక్మిణి వారి పల్లకీ సేవ, సంత్ గోరా కుంబార్ మహరాజ్ చిత్రపటాన్ని భజన కార్యక్రమాలతో దిండిగా ఊరేగింపు నిర్వహించారు. ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుంటామని సంఘ సభ్యులు తెలిపారు. సోమవారం మందిరంలో గులాల్,ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో , జల్లపల్లి, ఎంఏ డాక్టర్, హకీమ్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, అలాగే ఈ కార్యక్రమంలో మ్మరి సంఘం అధ్యక్షులు నడిపి సాయిలు, సంఘ సభ్యులు సాయిరాం, సాయిలు(మున్ని), విఠల్, పర్వయ్య, హోన్మండ్లు, అశోక్, లక్ష్మణ్, రవి, బైరపూర్ కమప్ప మహరాజ్, దొండిబా మహరాజ్, రామేశ్వర మహరాజ్, గాండ్ల సాయిబాబా, గాండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మంథని
## దేవునిపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కామటి మల్లేష్




**పాల్వంచ ప్రజాజ్యోతి మే 6.** మంథని దేవునిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కామటి మల్లేష్ తో పాటు సంఘ సభ్యులు, యువకులు బిఆర్ఎస్, బీజేపీ లకు చెందిన సుమారు 40 మంది ఆ పార్టీలకు రాజీనామా చేసి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరరు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను అమలు చేస్తున్న తీరని చూసి పార్టీలో చేరుతున్నామన్నారు. త్వరలో మరో వంద నుండి 100 నుండి 50 మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరన్నట్లు వారు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు.

## కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి



**ఎల్లారెడ్డి మే- 6( ప్రజా జ్యోతి)** తెలంగాణ మొదటి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణ ప్రజల కష్టాలు తెలుసుకొనడాం కోసం తలపెట్టిన బస్సు యాత్ర నేడు కామారెడ్డి జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని ఎల్లారెడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జలెందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సతీష్ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి మండలం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా నేడు జరగబోయే బస్సు యాత్రలో మండలంలోని బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ చౌరస్తాలో సాయంత్రం 4గంటలకు మాజీ సీఎం ప్రజలను నుద్దేశించి మాట్లాడతారని అన్నారు. కావున ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జలందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సతీష్ ,ఎల్లారెడ్డి సొసైటీ ఛైర్మన్ ఎగుల నర్సింహులు,ఎల్లారెడ్డి బీఆర్ఎస్ యువ నాయకులు అట్కారి బబ్లూ,పడమటి దయాకర్ పాల్గొన్నారు.

## వాడి రెడ్డి సంఘ సభ్యులు 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**పాల్వంచ ప్రజాజ్యోతి మే 6.** మండలం వాడి గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు 80 మంది రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు.

## స్విమ్మింగ్ ఫీజు తగ్గించాలన్నందుకు యువకులపై దాడి

- ఓ ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్ నిర్వహకుల దాష్టీకం
- తాగి స్విమ్మింగ్ పూల్‌కు వచ్చినట్టు వారి చేత చెప్పించిన వైనం
- తాగి వచ్చినట్టు చెప్పకుంటే చంపేస్తాం
- వీడియోలు తీసుకున్న స్విమ్మింగ్ పూల్ యాజమాన్యం
- రాడ్లు, కట్టెలు, బీర్ సిసలతో యువకులపై దాడి






**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 06** స్విమ్మింగ్ ఫీజు తగ్గించలన్నందుకు యువకులపై ఓ ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు దాడి చేసిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. మాక్లూర్ మండలం మదన్ పల్లి గ్రామంలో గల సుభాష్ గార్డెన్ కు నిజామాబాద్ రూరల్ మండలం తిర్మన్ పల్లి గ్రామనికి చెందిన యువకులు నవీన్, రాజేష్, లింబాద్రి, రంజిత్ అనే నాల్గురు స్విమ్మింగ్ కోసం వెళ్లారు.అక్కడ ధరలను చూసి నోరు వెళ్ళబెట్టారు.దీంతో యాజమాన్యం దగ్గరకు వెళ్లి గత సంవత్సరం తక్కువగా అన్న ధరలు అమంతం పెంచేసారని,ధర తగ్గించాలని కోరగా యాజమాన్య సిబ్బంది బూతులు తిట్టడం మొదలు పెట్టడంతో ఎందుకు తిడుతున్నావ్ అన్నందుకు ఆ స్విమ్మింగ్ పూల్ యాజమాన్యం వారి మాటలను లెక్క చేయకుండా ఆ నాల్గురు యువకులను క్రూరంగా ఓ గదిలో బంధించి అక్కడే ఉన్న తమ ప్రైవేట్ బౌన్సర్లు ఇనుప రాడ్లతో,కర్రలతో,సీసాలతో ఇష్టారీతిన దాడికి దిగారు.ఇదిలా ఉండగా స్విమ్మింగ్ కీ తాగి వచ్చినట్టుగా చెప్పాలని,చెప్పకుంటే తమ నలుగుర్ని చంపేస్తామని బెదిరించి యువకులు వీడియోలు తీసినట్టు గాయపడ్డ యువకులు తెలిపారు.గతంలో కూడా కామారెడ్డి జిల్లాకు చెందిన యువకులను కూడా సుభాష్ గార్డెన్ నిర్వాహకులు కొట్టినట్లు స్థానిక వసూలు తెలిపారు.నాల్గురి యువకులపై జరిగిన ఘటనపై నార్త్ రూరల్ సీఐ సతీష్ కుమార్ ను వివరణ కోరగా ఇరువురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## బీరప్ప స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న వినయ్ రెడ్డీ




**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 06** మాక్లూర్ మండలం చిక్లి గ్రామంలో బీరప్ప స్వామి కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా వినయ్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒరికే భూమన్న కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, నందిపేట్ మండల అధ్యక్షుడు మంద మహిపాల్,మాక్లూర్ విండో చైర్మెన్ అశోక్, మాజీ ఎంపీటీసీ బోజన్న,దయాకర్ రావు, మస్కట్ రమేష్, శ్రీధర్, కాశిరం, అరుణ్, షబ్బీర్, బీరప్ప సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం



**రుద్రూర్, మే 6 (ప్రజా జ్యోతి) :** జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ కు మద్దతుగా రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ లో సోమవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామంలోని వివిధ కాలనీలలో గడప గడపకు వెళ్లి చేతి గుర్తు కే ఓటు వేసి మా పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వానికి బలపర్చాలని, అందుకుగాను ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారం కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి.గంగామణి రాజావర ప్రసాద్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాంబాబు, ఉపాధ్యక్షులు కంచపల్లి సాయిలు, కాంతారావు, కార్తీక్, సూరి గోపీ, బురిగేడీ బుజ్జీ, పి.రాజు, మహేష్, టీవీ లక్ష్మణ్, మైనారిటీ సోదరులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండా కాంగ్రెస్ పార్టీ



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 6** పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలంలోని అంజనీ, శివ్వాపూర్, తలాబ్ తండా, చావ్ నీ తండా లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని,ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ,చేతి గుర్తుకు ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.మన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు,ఎంపి అభ్యర్థి సురేష్ శెట్కార్ ల సహాకారంతో మన మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ మచ్చలేని నాయకుడని ఆయన తెలిపారు. శెట్కార్ కుటుంబం తరతరాలుగా ప్రజాసేవలో ఉందని తెలిపారు. బీజేపీ అభ్యర్థి బిబిపాటిల్ అవకాశవాది అని,పదేండ్లు బిఆర్ ఎస్ పార్టీ తరపున ఎంపి గా ఉండి ప్రజలకు ఎలాంటి సేవచేయలేదని తెలిపారు. బిఆర్ ఎస్ పుట్టి ముంచి బిబి పాటిల్ బిజెపిలో చేరాడని ఈ ఎన్నికల్లో ఆయనను బీజేపీని చిత్తుగా ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లప్పపటేల్, నాగిరెడ్డి పటేల్, శ్యామప్పపటేల్, మోహన్, కల్లూరి పండరి, డాక్టర్ సంజీవ్, శ్రీనివాస్, చప్టే నాగు, రషీద్, సాయగౌడ్, నాన్దేవ్ పటేల్, మష్ణుపటేల్, మధుసింగ్, గణపతి, కుమార్ సింగ్, బన్ని లాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**రుద్రూర్, మే 6 (ప్రజా జ్యోతి):** బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కోడలు రచన పాటిల్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం రుద్రూర్ మండల కేంద్రంలో మండల బీజేపి పార్టీ నాయకులతో కలిసి ఆమె ప్రచారంలో పాల్గొన్నారు. చెరువు కట్ట వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.. బీజేపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దేశం కోసం, ధర్మం కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి ప్రధానీ మోడీ అని ఆమె పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మ్యానిఫెస్టోలోని అంశాలను వారికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. అదేవిధంగా బీజేపి పార్టీ కార్యాలయం వద్ద బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు హరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, బీజేపి పార్టీ నాయకులు శంకర్ పటేల్, గణేష్, వడ్ల సాయినాథ్, వంజరి శ్రీనివాస్, కటికే రామ్ రాజ్, సంజీవ్, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ గోరా కుంభర్ పల్లకి సేవా




**రుద్రూర్, మే 6 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ గ్రామంలో కుమ్మరి కులస్థుల ఆధ్వర్యంలో సోమవారం సంత్ గోరా కుంభర్ పల్లకి సేవా నిర్వహించారు. ప్రధాన వీధుల ద్వారా శోభయాత్ర నిర్వహించారు. అనంతరం శ్రీ విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన అధ్యక్షులు కుమ్మరి సాయిలు, కుమ్మరి బాలరాజు, కుమ్మరి దశరథ్, సాయిలు, లక్ష్మణ్, అశోక్, రాజు, హనుమాన్లు,ఁచిన్నప్ప, విఠల్, లాలయ్య, నడిపి పోశెట్టి, పిరయ్య, ఉదయ్, ఇస్తరీ, మంత్రి గంగారం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి నగదు అందజేత

**కోటగిరి (పోతంగల్), మే 6 ప్రజా జ్యోతి,** పోతంగల్ మండల కేంద్రంలో సంత్ గోరా కుంబార్ మహరాజ్ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ విఠల్ రుక్మిణి మందిరం వద్ద కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖండ హరినామ సప్తహ ముగింపు సందర్భంగా మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు యం.ఏ హకిం తన వంతుగా కొంత నగదును కార్యక్రమానికి అందజేశారు. అందజేసిన వారు అబ్దుల్ వాజిద్, ఠాకూర్ టింకు, షేక్ మసూద్, కుమ్మరి సంఘ సభ్యులు నడిపి సాయిలు, సాయిరాం, సాయిలు, గంగాధర్, రవి తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా జరుగుచున్నవి

- అదనపు కలెక్టర్ చంద్రమోహన్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 6.** జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మంచి ఊపుమీద ఉందని, ట్యాబ్ ఎంట్రీ కూడా వేగవంతంగా జరుగుచున్నదని, మూడు రోజులలోగా రైతులు ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామని, రైతులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అన్నారు. కాగా ఎప్పుడైనా అకాల వర్షాలు పడే ప్రమాదమున్నందున ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ రాత్రి పొద్దుపోయాక కూడా సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి, ట్యాబ్ ఎంట్రీ ఏ రోజుకారోజు పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సోమవారం తాడ్వాయి మండలం కృష్ణాజివాడ, సంతాయిపల్లి, బ్రాహ్మణపల్లి లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను, తాడ్వాయి లో హెచ్.కె.జి.యెన్. రైస్ ఇండస్ట్రీస్ ను జిల్లా పౌర సరఫరా అధికారి మల్లికార్జున్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎండలు బాగా ఉన్నందున నీడ, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని నిర్వహకులు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం తూర్పారబట్టుటకు ప్యాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు అందించాలని, ఎటువంటి తరుగు తీయరాదనిన నిర్వాహకులకు సూచించారు. రైస్ మిల్లర్లు కూడా కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం వచ్చిన వెంటనే ఆన్ లోడ్ చేసుకోని ఆన్ లైన్ ప్రొక్యూర్మెంట్ మేనేజిమెంట్ సిస్టం ( ఓ.పి .ఏం.ఎస్.) లో నమోదు చేసి అకనాలెడ్జ జారీచేయాలని అన్నారు. , ఇందులో ఎటువంటి ఎటువంటి అభ్యంతరాలు చెప్పరాదని, తాత్పర్యం చేయరాదని లారీలను త్వరగా పంపించాలని హితవు చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో 31 కొనుగోలు కేంద్రాల ద్వారా 34,251 మంది రైతులకు చెందిన 422 కోట్ల విలువ గల 1,91,567 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 86 శాతం టాబ్ ఎంట్రీ చేసి 77 శాతం మేర అనగా ,47,658 మెట్రిక్ టన్నులకు సంబంధించి 325 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమచేశామన్నారు. మిగతా వారికి ట్యాబ్ ఎంట్రీ పూర్తైన వెంటనే డబ్బులు వారి ఖాతాలో వేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.

## భాజపా అభ్యర్థి రఘునందన్‌ను గెలిపించాలి

* జిల్లా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి



**కొల్చారం, ప్రజాజ్యోతి:** మెదక్ పార్లమెంట్ భాజపా అభ్యర్థి రఘు నందన్ రావు ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల యాదగిరి కోరారు. సోమవారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో ఉపాధి హామీ కూలీల దగ్గరకు అభ్యర్థించారు. అలాగే వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాల్వంచ రాజేందర్ గౌడ్, అధ్యక్షులు తమ్మలి సంతోష్ కుమార్, అనిల్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ దుర్గాప్రసాద్ గౌడ్, బిజెపి కార్యకర్తలు, నేరెళ్ల సాయి పిట్ల బిక్షపతి, శేఖర్, నవీన్, సత్యనారాయణ, కావేరి చారి తదితరులు పాల్గొన్నారు.

## జంగమ సమాజం సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంలో బిబి పాటిల్



**జహీరాబాద్, మే 06( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణ సమీపం లోని రంజోల్ రాజయోగ ఆశ్రమంలో నియోజకవర్గ పరిధిలోని జంగమ సమాజం సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి నాగయ్య స్వామి,నియోజకవర్గ తాలూకా అధ్యక్షులు మల్చల్మా శ్రీనివాస్ స్వామి (రాజు స్వామి ), పట్టణ అధ్యక్షులు శివ కుమార్ స్వామి లతో పాటు రాజయోగ ఆశ్రమ నిర్వాహకులు రాచయ్య స్వామి, వివిధ మండలాల కుల సంఘం సభ్యులు బసయ్య స్వామి, వీరయ్య స్వామి, నరేష్ స్వామి, శర్ణయ్య స్వామి, పురోహితుల సంఘం సభ్యులు అంకిత్ స్వామి, గణేష్ స్వామి, గురుప్రసాద్, శివప్రసాద్, విశ్వనాథ్, సంతోష్, అయ్యప్ప లతో బిబి పాటిల్ వారి సమస్యాల పై చర్చించారు. జంగమ సమాజం సభ్యులు బిబి పాటిల్ స్పందన కు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్ స్వామి, జంగమ సమాజం సభ్యులు వీరేష్ స్వామి, నందు స్వామి, బస్వరాజ్ స్వామి, రాజు స్వామి, చంద్ర శేఖర్ స్వామి, చింటు, వీరేష్, సిద్దాపురం అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరికలు

* ఆరు గ్యారెంటీల అమలులో రేవంత్ రెడ్డి విఫలం
* మోడీ గ్యారెంటీ కీ ప్రజల్లో అపూర్వ ఆదరణ
* భారీ మెజారిటీతో గెలిపించండి



**జహీరాబాద్, మే 06( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో పలువురు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. కోహీర్ మండలం పిచరగాడి, రెడ్డి పల్లి గ్రామాలకు చెందిన పలువురు బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా బిబి పాటిల్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై బాజాపా లో చేరుతున్నారు అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి మోడీ తోనే సాధ్యం అని స్పష్టం చేశారు. దేశంలో ఎన్నో ఏళ్లుగా పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలం అయ్యాడని విమర్శించారు. ప్రజాసమస్యలు పట్టని కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు వెళ్ళి ఓటును ఎలా అభ్యర్థిస్తున్నారని మండిపడ్డారు. మోడీ గ్యారెంటీ కి ప్రజల్లో అపూర్వ ఆదరణ లభిస్తోందని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను అభివృద్ధి చేశానని, జాతీయ రహదారులు,రైల్వే లైన్, కేంద్రీయ విద్యాలయం, తదితర అన్ని రకాలుగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్

**అల్లాదుర్గం మే 06 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం జైరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను గెలిపించాలని కోరుతూ సోమవారం మండల పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలో నీ అప్పాజీపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని ఓటర్లకు వివరించారు. అలాగే చేవెళ్ల గ్రామంలో మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, నాగయ్య, శ్రీనివాస్, ప్రభు తదితరులు ఉన్నారు.



# తుర్కవాడలో నీటి ఎద్దడి



**కంగ్టి, మే 6(ప్రజాజ్యోతి):** కంగ్టి మండలంలోని తుర్కవాడ గామ గ్రామంలో గత నాలుగు రోజులుగా తీవ్ర నీటిసమస్య వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టించుకునే వారు లేరని కాలనీ మహిళలు సోమవారం ప్రజాజ్యోతి తో ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ సరఫర నిలిచిపోయి నాలుగు రోజులు అవుతున్నప్పటికి గ్రామంలో ఎవరు పట్టించుకోవడం లేదని దళిత కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో మిగతా కాలనిలో నీటి సరఫరా పుష్కలంగా ఉన్నప్పటికీ కేవలం దళిత కాలనిలో మాత్రమే నీరు రావడం లేదని, గ్రామ సర్పంచ్ లేకపోవడంతో ఎవరిని అడిగిన పట్టించు కోవడంలేదని అన్నారు. స్పెషల్ అధికారుల పాలన కావడం వల్ల అధికారులు పట్టించుకోవడం లేదు పంచాయతీ సెక్రటరీకి అడిగిన రేపు మాపు అని దాట వేస్తున్నాడని, తీవ్రమైన ఎండ కావడం వల్ల చిన్నపిల్లలతో సైతం బోర్ల నుండి నీళ్లు మొయిస్తున్నామని ఎండ తీవ్రతకు తట్టుకోలేక వారికీ వడదెబ్బ తగిలి జ్వరం బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగడానికి సైతం నీళ్ళు దొరకడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి దళిత కాలనీ నీటి సమాష్య పరిష్కరించాలని కోరుతున్నారు. లేదా ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభ

* పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్
* హాజరైన యంపి అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కర్



**జహీరాబాద్, మే 06( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మండల కేంద్రము లో పంక్షన్ హాల్ లో నిర్వ హించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దలందరూ కూడా ఈ దేశాన్ని రక్షించడం తోపాటు ఈ దేశంలో ఉన్న పేదరికం నిర్మూలించడంతో పాటు ఎవరికి భూమి ఉన్నది ఎవరికి ఇల్లు ఉన్నది ఎవరికి తిండి ఉన్నది ఎవరికి లేదు అనే దాని మీద విచారణ చేసి మనం అడగకుండానే మనకందరికీ భూమి లేని వారికి భూములు ఇచ్చిందని మనం అడగకుండానే ఇల్లు లేని వారికి అందరికీ ఇండ్లు ఇచ్చిందని మన పిల్లలకి అందరికీ కూడా చదువులు నేర్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది ఇందిరాగాంధీ అని అన్నారు. అదేవిధంగా గత 10 సంవత్సరాలు గా మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రిగా ఉన్నాడు. ప్రధాన మంత్రిగా పది సంవత్సరాలు ఉన్న మోడీ ఝరా సంగంలో ఏమన్నా అభివృద్ధి చేశాడా అని ప్రశ్నించారు. మన గురించి ఆలోచించే మన యొక్క అభివృద్ధిని ఆకాంక్షించిన కాంగ్రెస్ పార్టీ కావాల్నా లేకపోతే పది సంవత్సరాలు పరి పాలన చేసి ఏం చేయకుండా ఉన్న బిజెపి పాలన కవాలా అని అన్నారు . ప్రజల కోసం పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఈరోజు రాష్ట్రంలో ప్రభుత్వంలో ఉన్నది మన ప్రభుత్వం అని యంపి గా కాంగ్రెస్ గెలిస్తె మరింతగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు ఉంటది కాబట్టి మీరందరూ కూడా జాగ్రత్తగా ఆలోచన చేసి మన ప్రభుత్వం ఉన్నది కాబట్టి మనకేది కావాలి అన్న మనకు అవకాశం ఉంటది కాబట్టి మన మందరం కూడా కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి ఓటేయాల్సిన అవసరం ఉందని అన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని మార్చేసి మనకి చివరికి ఓటు హక్కు కుడా లేకుండా చెసేదుకు కుట్ర లో భాగంగానే 400ల యంపి సీట్లు అడుగుతున్నారు. 400ల సీట్లు వస్తే తర్వాత భారత దేశంలో ఎలక్షన్ ఉండదు అని ప్రెసిడెంట్ రూల్ పెడతారు అని అన్నారు. ఎవరికి రిజర్వేషన్స్ ఉండవు అని అన్నారు. రాజ్యాంగ రక్షణ జరగాలన్న, రిజర్వేషన్ల పరిరక్షణ జరగాలన్న కాంగ్రెస్ తోనే సాధ్యం అని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కర్ ని అధిక మెజారిటీ తో గేలిపించాలని కోరారు.

# కారు ప్రచారం... జోరు



-ఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి గెలుపు కాయం

**మర్కూక్ మే 06( ప్రజాజ్యోతి )** మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామంలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి నీ గెలిపించాలని కరపత్రాలు పంచుతూఇంటింటి ప్రచారం నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి. బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య అనంతరం ఉపాధి హామీ పథకం వద్ద ఉన్న గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రజలకు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని,బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పథకాలను కూడా రాష్ట్రంలో అమలు చేయలేక రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రజల కోసం సిద్దిపేట జిల్లా పరిపాలన అధి కారిగా ఎన్నో సేవలు అందించి సిద్దిపేట ను దేశంలో అగ్రస్థానంలో ఉంచి, మెదక్ ప్రజల కోసం నేడు పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకగా పోటీ చేయబోతున్న వెంకట్ రామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. గెలిచిన అనంతరం ట్రస్ట్ ద్వారా అనేక సేవలు మన పేద,మధ్యతరగతి కుటుంబాలకు అందాలి అనే తాపత్రయంతో ఉన్నటువంటి బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్,ఎంపీటీసీ గోలి నరేందర్,తాజా మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్ రెడ్డి ఉపాధ్యక్షులు రామచంద్రం లక్ష్మణ్, సురేష్ గౌడ్, జి వెంకటే ష్,ఆంజనేయులు, కనకయ్య,శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దుద్దెడలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పాలను కొనసాగించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు ఆరేపల్లి మహదేవ్ గౌడ్, సిద్దిపేట జిల్లా గౌడ సంఘం కార్యదర్శి పెద్దంకుల శ్రీకాంత్ లు అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న విధానంపై అవగాహన కల్పించారు. పేద కుటుంబంలో పుట్టి ప్రజలకు సహాయం చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చిన నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకుంటే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోగుట మండల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం గౌడ్, కో ఆర్డినేటర్ పంజ చిరంజీవి, మల్లిఖార్జున్, పంజా అఖిల్, సీనియర్ నాయకులు నూరోద్దిన్, ఆరెపల్లి శ్రీని వాస్, మిద్దె సురేష్, కనకా రావు, ఆరెపల్లి భాస్కర్, కుసుంబ సతీష్, సుద్దాల కర్ణాకర్, డాన్ శీను, గాజుల పాటి కార్తిక్, బుడాల రాజు, మగ్దుం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ



**చిన్నకోడూర్ ,మే 06(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రం లో ఎన్నికల ప్రచారం లో భాగంగా చిన్నకోడూర్ మండలంలో పాల్గొన్న ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు ఉమేష్ చంద్ర ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి ని ఎంపీ గా ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే సిద్దిపేట అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్, మండల ఎంపీటీసీల పోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, ఎంపీటీసి శారద రమేష్,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మధుసూధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బొల్లం చంద్రం, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ గుడుమల్ల రాజ లింగం పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఎంపీ గా బిబీ పాటిల్‌ను గెలిపించండి



**అల్లాదుర్గం మే 06 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం బిజెపి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జైరాబాద్ ఎంపీ అభ్యర్థి కి ఓటు వేయాలని అభ్యర్థించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని, వేరే పార్టీలతో అభివృద్ధి శూన్యమని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. జహీరాబాద్ ఎంపీగా బిబి పాటిల్ ను గెలిపించుకొని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రాంతం అభివృద్ధి సాధించుకుందామని ఓటర్లను కోరారు. కార్యక్రమం బిజెపి మండల ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, రెడ్డిపల్లి అధ్యక్షులు గోపాల్ మైనార్టీ నాయకులు మౌలానా తదితరులున్నారు.

## దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయం

* కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా రాదు
* అన్ని వర్గాల ప్రజలు యువకులు మోడీ వైపే చూపు
* మండల బిజెపి మాజీ అధ్యక్షులు మాదాసు వెంకట్ గౌడ్



**రాయపోల్ మే 6 (ప్రజా జ్యోతి )..** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోడీ గాలి వీస్తుందని. మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టడం ఖాయమని రాయపోల్ మండల బిజెపి మాజీ అధ్యక్షులు మాదాసు వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ లేదని. ఇప్పటికీ ఆ పార్టీ సర్వేల ప్రకారం చేతులెత్తే సిందని. దేశవ్యాప్తంగా బిజెపి పార్టీకి 400 సీట్లు పైగా గెలు చుకొని అధికారం చేపట్టడం ఖాయమని ఆయన దిమా వ్యక్తం చేశారు. బిషోత్తంగా అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆద రణ కోల్పోయిందని. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోడీ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టడంతో దేశంలో మరోసారి బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు మెదక్ అభ్యర్థిగా భారీ మెజార్టీ తో గెలుపొందడం ఖాయమని రాయపోల్ మండల మాజీ బిజెపి అధ్యక్షులు వెంకట్ గౌడ్ పేర్కొన్నారు.

## పరామర్శ



**సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి:** దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ కుటుంబాన్ని మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించారు.శంకర్ తండ్రి పెద్దలింగని రాజయ్య మరణించిన సమాచారం తెలుసుకొని లింగుపల్లి కి వచ్చి రాజయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డి, ఎస్సీ,ఎస్టి కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ ,బిఅర్ ఎస్ నాయకులు మనోహర్ రావు,మదాసు శ్రీ నివాస్,మండల వైస్ ఎంపీపీ రాజులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**సిద్దిపేట(మిరుదొడ్డి)ప్రజాజ్యోతి:** పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు ఎంపీపీ గజ్జల సాయిలు అన్నారు. మీరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో మాజీ సర్పంచ్ కిష్టయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం 5 గ్యారంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని తెలపడం జరిగిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు ప్రజలు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశం, సీనియర్ నాయకులు గుట్టల్, హర్షద్, కనకరెడ్డి పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీ ని ఓడించండి

**ఇండియా కూటమిని గెలిపించండి..**
**-సిపిఐ (యం-ఎల్) న్యూడెమోక్రసీ పరిగి డివిజన్ కార్యదర్శి మల్లేష్**

పరిగి, మే 06: (ప్రజా జ్యోతి)
సిపిఐ (యం–ఎల్) వన్యూడెమోక్రసీ పరిగి నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంను సోమవారం పరిగి పట్టణంలో నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ (యం–ఎల్) న్యూడెమోక్రసీ పరిగి డివిజన్ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వన్ని



ఓడించాలని అన్నారు. బిజెపి గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జిఎస్టి పేరుతో పన్నుల రూపంలో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ, బడా పెట్టుబడిదారులకు వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు మాఫి చేశారని, ప్రభుత్వ సెక్టార్ కి సంబంధించిన సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, ప్రైవేటీకరణ లో రిజర్వేషన్లు రద్దు అవుతాయని కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా పోతాయని అన్నారు. పార్లమెంట్లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉ ందని, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతు పార్లమెంట్లో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, స్వాతంత్ర సమరయోధులకు అలాగే ఇతర వ్యక్తులకు మతం రంగు పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగము, అధిక ధరలు, రైతు, కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి సంక్షోభంలో కి నెట్టివేశారని కావున పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సీపీఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసి నాయకులు కె బసిరెడ్డి, బి మహేందర్, జె శివకుమార్, బి మహేందర్, ఎండి షరీఫ్, కె నర్సింలు, కే వెంకటేష్, బి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పాలన కోరుకుంటున్న పల్లె జనాలు

**-కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరు**
**-మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్**

తాండూర్ మే 6 ప్రజా జ్యోతి : దేశవ్యాప్తంగా పేద ప్రజలు ఇందిరమ్మ పాలనను కోరుతున్నారని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డె శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం రోజు తాండూర్ మండలం అంతారం గ్రామంలో ఇంటింటికి



తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరుతు ప్రచారకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద వాడికి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అందించడంతోపాటు రైతుల రుణమాఫీ ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలు అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారు అన్నారు. మతతత్వ పార్టీ అయినా బిజెపి కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉ న్నప్పటికీ ఏ ఒక్క రోజు కూడ పల్లెల వైపు చూడని బిజెపి నాయకులు ఇప్పుడు పల్లెల్లో తిరుగుతూ ప్రజలను మోసం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని విమర్శించారు . బిజెపి ఎన్ని మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ వెంటే పల్లె జనాలు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళు పాలించాం ఇంకో ఐదేంట్లిస్తే దేశాన్ని నాశనం చేస్తామనే విధంగా బిజెపి నాయకులు ఎదురుచూస్తున్నారని విమర్శించారు. ప్రతి పల్లెను అభివృద్ధిపరిచే విధంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఎన్ని నిధులైన మంజూరు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెండ నర్సిములు, ఎల్ రాజేందర్, జంగని మొగులయ్య, సంగెం రాజు, బొడ్డే అనంతయ్య, బొడ్డే ప్రభాకర్ సంగెం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పాలమూరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు రాందాస్ నాయక్,వడ్డే శేఖర్, దయ్యాల మల్లేష్**
**మక్తగూడ లో జోరుగా ఇంటింటా ప్రచారం**

కొత్తూరు మే 06 (ప్రజా జ్యోతి)
పాలమూరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాందాస్ నాయక్,వడ్డే శేఖర్,దయ్యాల మల్లేష్ అన్నారు.సోమవారం కొత్తూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు అందుకుంటుంది.కాంగ్రెస్ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి గెలుపు కోసం



కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తుందన్నారు.రాష్ట్రంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోకుల శ్రీరాములు,బోకుల రాజు,ఏ శ్రీను,కే పాండు, లక్ష్మణ్,కే అంజయ్య,వెంకటేష్ గౌడ్,శ్రీశైలం,లక్ష్మయ్య,వడ్డే అశోక్,డి శ్రీశైలం,జి కృష్ణయ్య, వై దయానంద్,కె రమేష్ గౌడ్, శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరు

**-పేదల సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం**
**-13న జరిగే ఎన్నికలలో 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బంటు మల్లప్ప**

తాండూర్ మే 6 ప్రజా జ్యోతి :
కాంగ్రెస్ విజయాన్ని ఎవరు కూడా ఆపలేరని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బంటు మల్లప్ప దీమా వ్యక్తం చేశారు. బిజెపి, బీఆర్ఎస్ ఎన్ని ఎత్తుగడలు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని చెప్పారు. ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని చెప్పారు. దేశవ్యాప్తంగా పేద ప్రజలు ఇందిరమ్మ పాలన కావాలంటున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బంటు మల్లప్ప పేర్కొన్నారు. సోమవారం రోజు తాండూర్ పట్టణం సాయిపూర్ 9వ వార్డు లో ఇంటింటికి తిరిగి నమూనా ఓటింగ్ యంత్రాన్ని చూపిస్తూ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో ప్రజలకు వివరించారు. చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా హస్తం గుర్తుకు ఓటు వేసి మద్దతుగా నిలవాలంటూ ప్రచారకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బంటు మల్లప్ప మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనునిత్యం ప్రతి పేద వాడికి ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అందించడంతోపాటు రైతులకు ఏక కాలం రూ 2లక్షల రుణమాఫీ, ఇల్లు లేని పేదవాడికి రూ 5 లక్షల సహాయంతో ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలు అందించడం కోసం ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. దేవుండ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నా బిజెపికి తగిన గుణపాఠం తప్పదన్నారు. కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ఏ ఒక్క రోజు కూడ పేదల కోసం ఆలోచించని బిజెపి నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని విమర్శించారు. మరోసారి ప్రజలను మోసం చేసే దిశగా బిజెపి ఎత్తుగడలు చేస్తుందని విమర్శించారు . బిజెపి నాయకులు ఎన్ని మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ వెంటే జనాలు ఉన్నారని ధీమా



వ్యక్తం చేశారు. 10 ఏండ్లు కేంద్రం అధికారంలో ఉన్న బిజెపి ఇంకో ఐదేంట్లిస్తే దేశాన్ని మారుస్తామంటూ గొప్పలు చెప్తున్నారన్నారు. పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారని గుర్తు చేశారు . ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ పి బాలరాజ్ , వడ్డె ఆనంద్, బంటు శేఖర్,బెజ్జి చెన్నయ్య, యం నరేష్, బంటు వెంకటప్ప,బంటు హన్మంత్,వడ్డె శేఖర్, తూర్పు అమృతప్ప,దాసరి నర్సిములు , బి గిరి, బంటు నరేష్ తదితరులు ఉన్నారు.

## గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని అభివృద్ధిని మన సీఎం రేవంత్ రెడ్డి చేస్తారు

**-ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ.**
**-ఎన్నికల కోడ్ అనంతరం ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు.**
**-త్వరలోనే రైతుబంధు అందరికీ అందుతుంది.**
**-రాముని పేరుతో ఇంటింటికిచ్చిన అక్షంతలు ఎక్కడినుంచి వచ్చాయి...?**

నవాబుపేట్ మే 6 (ప్రజా జ్యోతి)
నవాబుపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి మీటింగులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన





బీమ్ భారత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో ఆంధ్ర ముఖ్యమంత్రి ఉన్నప్పుడు మన రాష్ట్రాన్ని అభివృద్ధి పరచకుండా వాళ్ల ప్రాంతాలు అభివృద్ధి పరచుకొని అనంతరం తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మాజీ సీఎం కేసీఆర్ తన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడం జరిగింది. అదేవిధంగా మన వికారాబాద్ ప్రాంతానికి చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన అదృష్టం అన్నారు.
ఎవరు చేయలేని అభివృద్ధిని ఎవరు ప్రవేశ పెట్టలేని సంక్షేమ పథకాలను మన రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి మన ప్రాంతం అభివృద్ధి కోసం ఇప్పుడు మనకు వచ్చిన అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మన ప్రాంతం అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఇంకా కొంతమందికి రైతుబంధు అందలేదని అంటున్నారు
కాబట్టి వారందరికీ కూడా రైతుబంధు అందే విధంగా చూస్తామని తెలిపారు. రైతు రుణమాఫీ ఆగస్టు 15 వరకు పూర్తవుతాదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్న సందర్భంగా ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి మీద ఒట్టేసి మరి చెప్పారని ప్రజలు గమనించి సహకరించాలన్నారు ఇది కచ్చితంగా జరిగి తీరుతుందని తెలిపారు. ఇప్పుడు నడుస్తున్న పార్లమెంట్ ఎన్నికల్లో మీరు రంజిత్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే ఐదు సంవత్సరాలు రంజిత్ రెడ్డి తో పనిచేపిచ్చే విధంగా నేను చూస్తానని తెలిపారు. ఈ ఎన్నికల కోడ్ అనంతరం ఇల్లు లేని వారికి ఇండ్లను కూడా ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రణాళిక చేపట్టిందన్నారు. అలాగే రేషన్ కార్డులు పెన్షన్లు సంక్షేమ పథకాల్లో ఇవన్నీ కూడా ఎన్నికల అనంతరం ప్రతి ఒక్కరికి చేరే విధంగా ప్రణాళికలు సిద్ధమయ్యాయి అని తెలిపారు. అక్షింతలు అనేటివి వివాహ సందర్భంలో కానీ పట్టాభిషేక సందర్భంలో కానీ ఇస్తారు.పీఠాధిపతులు చెపుతున్న వినకుండా తన సొంత స్వలాభం కోసం రామ మందిరం పూర్తి నిర్మాణం కాకుండానే అక్షంతలను బయటికి పంపించడం సరైనది కాదని నరేంద్ర మోడీకి పీఠాధిపతులు ఎంత చెప్పినా వినలేదన్నరు. ఆ అక్షంతలు అనగా హైదరాబాదు ప్రాంతం నుంచి వచ్చాయని తెలిపారు. రామ మందిరము పూర్తిస్థాయిలో ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. ఇటువంటి సందర్భంలో రాముని పేరిట అక్షంతలు తీసుకురావడం అది మనకే అనిష్టమని పీఠాధిపతులు చెపుతున్న ఎవరు వినలేదని తెలిపారు. కాబట్టి ప్రజలందరూ ఆలోచించి ఈరోజు కేవలం ఒక కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గణపురం ప్రసాద్ చింపుల సత్యనారాయణ రెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి సామా వెంకటరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ శ్రీధర్ చేవెళ్ల అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ధర్మానికి ఆ ధర్మానికి జరుగుతున్న ఎన్నికలు

నవాబుపేట్ మే 6 (ప్రజా జ్యోతి)
నవబుపేట్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశంలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలు ధర్మానికి ఆ ధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. భారతదేశ అభివృద్ధి



కోసం భారతీయ జనతా పార్టీ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి భారతదేశాన్ని అభివృద్ధి దేశంగా మార్చడానికి ఈరోజు ప్రపంచ దేశాలలోనె భారతదేశాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 సంవత్సరాలు పరిపాలించిన ఈ దేశంలో ఆర్థిక వ్యవస్థను రాజకీయ వ్యవస్థను చిన్న భిన్నం చేసిందన్నారు. అలాగే సంక్షేమ పథకాల పేరుతో పేదరికముగా ఉన్న ప్రజలని మరింత పేదరికం పెరగడానికి దోహద పడిందన్నారు. కుల మత ప్రాంతీయ తత్వంతో కాంగ్రెస్ ప్రభుత్వం చిచ్చులు పెడుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందకుండా కృంగి కృషించి పోవడానికి కాంగ్రెస్ పార్టీ కారణమన్నారు. ఇప్పటి సంవత్సరాల కాలంలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని ప్రపంచ దేశాలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు భారతదేశపు సహాయం కోసం చూసే విధంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో భారతదేశం ఆర్థికంగా ఎదగడం కూడా జరిగిందన్నారు. భారతదేశం కుల మత ప్రాంత భేదాభిప్రాయాలు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టి అభివృద్ధిలో నడిపించిందన్నారు. మిగతా ప్రభుత్వాలు దసరాకి సంక్రాంతికి ఈ విధంగా విచక్షణ రైతంగా ఖర్చు పెడుతూ ప్రజలని అభివృద్ధి కోసం ఆలోచించకుండా వాటిలో ముంచుతున్నారన్నారు. దేశంలో అందరూ సమానంగా ఉండాలని అభివృద్ధి చెందాలని భారతీయ జనతా పార్టీ ముందుండి నడిపిస్తుందన్నారు. గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన బి ఆర్ ఎస్ పార్టీ చెందిన రంజిత్ రెడ్డి ఇప్పుడు ఆ పార్టీని వీడి కాంగ్రెస్లో కలవడం విడ్డూరం అన్నారు. ఇది కెసిఆర్ కు వెన్నుపోటు అని తెలిపారు. భారతీయ జనతా పార్టీలో చేరడం కోసం రంజిత్ రెడ్డి ఢిల్లీలో మంతనాలు జరిపిన ఫలించకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డిని అనకూడని పద బావ జ్వాలాలతో తిట్టిన ఇప్పుడు రేవంత్ రెడ్డిని చేర్చుకోవడం విడ్డూరమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన బీమ్ భారత్ ఓటమిపాలై తలదించుకునే స్థితిలో ఉన్న రమ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని ఎలా గెలిపిస్తారని తెలిపారు. ఓటమిపాలైన భీమ్ భారత్ ఇప్పుడు ఇదే చేవెళ్ల గడ్డమీద ప్రజల వద్దకి ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు అని ప్రశ్నించారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తే దేశము అభివృద్ధి చెందుతుందని అదే రంజిత్ రెడ్డికి ఓటు వేస్తే చరిత్రహీనుడుగా మిగులుతాడని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. ఎందుకు అంటే గతంలో రంజిత్ రెడ్డి పైనే స్కాములు ఉన్నాయని, కోడిగుడ్లు దాన భూముల స్కాములు చేసి ఈరోజు వాటిని కాపాడుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. హైదరాబాదులో 100 సంవత్సరాల చరిత్ర ఉన్న హనుమాన్ మందిరాన్ని కుల ఒకటి అపార్ట్మెంట్ కడుతున్న రంజిత్ రెడ్డిని ఏమనాలి అన్నా రు. రంజిత్ రెడ్డి చేవెళ్లగడ్డ నా ఊపిరి నా శ్వాస అన్ని మాట్లాడుతున్న పదజాలను విడ్డూరం కలిగిస్తున్నాయి అన్న రు. ఎందుకంటే రంజిత్ రెడ్డి ఏ ప్రాంతానికి చెందినవాడు మీకందరికీ తెలుసు అతడి ఇక్కడికి వచ్చి చేవెళ్లగడ్డ మీద పోటీ చేయడం తన సొంత స్వలాభం కోసమే తప్ప మరి ప్రజలను ఉద్ధరించడానికి కాదన్నారు. చేవెళ్ల గడ్డ అభివృద్ధి చెందాలంటే ఈ గడ్డమీదనే పుట్టిన వారికి సాధ్యం అన్నారు. ఏ ప్రాంతంలో ఏ గ్రామంలో ఏ మండలంలో ఏది కావాలన్నా స్థానికంగా ఉన్న వారికి సాధ్యమన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఈ గడ్డమీదనే పుట్టినవాడు కనుక గతంలో వాళ్ల తాత ఉపముఖ్యమంత్రిగా చేశారు అలాగే ఈ రాష్ట్రం కూడా వాళ్ళ తాత పేరుమీద రంగారెడ్డి జిల్లాగా మారిందంటే వారు ఎంత అభివృద్ధి చేస్తే ఈ స్థాయికి వచ్చారో ప్రజలు ఒకసారి ఆలోచించాలి అన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజల మనిషి మంచి మనసున్న మనిషి విద్యావంతుడు ప్రజల బాగోగులు తెలిసిన వ్యక్తి కాబట్టి ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో మూడు లక్షల పైన మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విట్టల్, శ్రీనివాసరెడ్డి, నవాబుపేట్ మండల్ ఇన్చార్జ్ రామకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సారా జగన్, రాష్ట్ర ఐటీ సెల్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు గాలయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

**కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.**
**బిఆర్ఎస్వి నాయకులు ఉదయ్ కిరణ్**

చేవెళ్ల మే 06(ప్రజా జ్యోతి):
చేవెళ్ల పార్లమెంట్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్వి నాయకులు దిమీటి ఉదయ్ కిరణ్ అన్నారు. సోమవారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయమన్నారు. చేవెళ్లలో మరోసారి బిఆర్ఎస్ జెండాను



ఎగరవేస్తామన్నారు. కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులుగా చెప్పుకునే కొండ విశ్వేశ్వర్ రెడ్డి రంజిత్ రెడ్డి లకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చిందే బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేవెళ్ల ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని చేవెళ్లకు కుదిబండగా ఉ న్న 111 జీవోను ఎత్తివేసామని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో షాబాద్ మండల పరిధిలో ప్రపంచ దిగ్గజ పరిశ్రమలను స్థాపించుకున్నామని గుర్తు చేశారు. శంకర్పల్లి మండలం, కొండకల్ లో రైల్వే విభాగాల తయారీ కంపెనీని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. కాంగ్రెస్ బిజెపి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిందని బిజెపి దేవుని పేర్లతో రాజకీయం చేస్తుందని ఇలాంటి పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బలహీన వర్గాల గొంతుకగా పార్లమెంటులో చేవెళ్ల ప్రాంత సమస్యల పట్ల ప్రశ్నించేతత్వం గల వ్యక్తి ని పార్లమెంటుకు పంపుదామని అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీ ధ్యేయంగా బడుగు బలహీన వర్గాలు గెలిపించాలని పిలుపునిచ్చారు. కాసాని గెలుపు కోసం భారత రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకులు పనిచేసి సమిష్టి కృషితో కాసానిని గెలిపించుకుం దామన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**
**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్కీజుగూడలో ప్రచారం**
**- చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం**

యాచారం, మే 06 (ప్రజాజ్యోతి):
సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కోరుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఆదేశాల మేరకు సోమవారం మల్కీజుగూడలో ఆ నాయకులు నిర్వహించిన ఇంటింటి ముమ్మర ప్రచారంలో సుధాకర్ పాల్గొన్నారు. సుధాకర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం , 500 లకే వంట గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్ల వరకు పేదప్రజలకు ఉచిత కరెంట్ , రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల ఉచిత కార్పొరేట్ వైద్యం, పారదర్శకమైన ఉద్యోగాల భర్తీ, రైతు బంధు, వచ్చే 15 ఆగస్టు లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తుందని ప్రజలకు చెబుతూనే సంక్షేమ పథకా లతో ప్రజలకు చేకూరే లబ్ధిని వివరించినట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే రంగారెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని చెతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జంగారెడ్డి, మాజీ సర్పంచ్ తనయుడు చీర శేఖర్, నాయకులూ వరికుప్పల, యాదయ్య, వి. ఎల్లయ్య, వి. కొండల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తాయి

**- ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్**
**- చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం**

ఇబ్రహీంపట్నం, మే 06 (ప్రజాజ్యోతి):
భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి గెలుపు



కొరకై ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ పలువురు రైతులను, వృద్ధులను, మహిళలను, యువతను కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు నుంచి విశేషమైన ఆదరణ లభిస్తుందని సంక్షేమ పథకాలే పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన నిలబడే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమన్నారు. ప్రజలు కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజల్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు బూత్ కమిటీల నాయకులు, అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రామ దేవతలు పూజారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

– పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి





మెట్‌పల్లి ప్రతినిధి మే 06 ( ప్రజాజ్యోతి) : రాష్ట్ర గ్రామ దేవతల పూజారులు గ్రామానికి చేస్తున్న సేవలు మరువలేవని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని వెంకటరెడ్డి గార్డెన్లో గ్రామ పూజారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామానికి గ్రామ దేవతల పూజారులు చేస్తున్న సేవలను గురించి ఆయన కొనియాడారు. ఎన్నికలు కాగానే గ్రామానికి చేస్తున్న గ్రామ దేవత పూజారుల సమస్యలనుపరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ధూప దీప, నైవేద్య వేతనాలు అందేలా కృషి చేస్తామన్నారు. పంబాల, దేవతా పోతురాజుల , బైండ్ల, కోలుపుల, అసాది ఐక్య సంఘం ఆత్మీయ సమావేశంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి . ఎంపీ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ గ్రామ దేవతల ఆత్మీయ సమ్మేళనంలో గ్రామ దేవత పూజారులను ప్రభుత్వము, గ్రామ పూజారులుగా గుర్తించి వారికి దీప దూప నైవేద్యం ఆలయ వేతనం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అన్ని జిల్లాలలో కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని, వీరి ఉప కులాలలో కొందరికి ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఉప కులాలు ఎవరికి రావో వారికి ఎస్సీ సర్టిఫికెట్ వచ్చేలా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అదే విధంగా వారి గౌరవ వేతనం కమ్యూనిటీ హాల్లో ఇతర సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ ఎన్నికలు అయిన తర్వాత్ సీఎం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని అన్నారు,ఇప్పుడు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం వీరి సమస్య సీఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి పరిష్కరిస్తామని. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అన్ని గ్యారెంటీల హామీలు నెరవేర్చారని, మన ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి చాలా మంచివారని, మన ప్రాంతం పట్ల పట్టు ఉన్న రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి కాబట్టి తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర గ్రామ దేవతల పూజారుల సంక్షేమ సంఘం వారి ఆత్మీయ సమ్మేళనంలో వారి సమస్యలు ఎన్నికలు కాగానే పరిష్కరిస్తామని గ్రామానికి మీరు చేస్తున్న సేవలు మరువలేమని దీప దూప నైవేద్య వేతనాలు మీకు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మీ కుల సర్టిఫికెట్లు, కమ్యూనిటీ హాల్ నిధుల మంజూరుకు అన్ని విధాలకృషిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను ఎంపీగా గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గం అలాగే జిల్లా అభివృద్ధి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగారావు రాష్ట్ర గ్రామ దేవతల పూజారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జంగా గంగాధర్,కొమిరెడ్డి కరం, కల్వకుంట్ల సుజిత్ రావు, కొమిరెడ్డి విజయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ వెంకటి, గంట వెంకటేష్గంటఅయోధ్య ,జంగా గంగస్వామి ,గౌరీలక్ష్మణ్ ,శివనందం, సతీష్ భవాని, బద్దం గంగాధర్, ఉపేందర్ ,అంబాలి గంగాధర్, జలంధర్, పురుషోత్తం, నవీన్, ప్రకాష్ ,మురళి,లక్ష్మీనారాయణ మనోహర్ షాకీర్, జెట్టి లక్ష్మణ్, సంఘ సభ్యులు కుల బాంధవులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

– రైతు, కూలీల సంక్షేమం కోసం కృషి చేస్తాం

– ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని, మే 6 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ సోమవారం పాలకుర్తి, బసంత నగర్ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేపట్టింది. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలను,గ్రామాల ప్రజలను కలిశారు. ఈ నెల13న జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పత్తిపాక రిజర్వాయర్, కుక్కలాగూడూర్ బండలవాగు కోసం రూ.350కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు.గతంలో అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులు ప్రజలను నిండా ముంచారని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి ప్రజల వద్దకు తిరుగుతున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.ఆగస్టు 15న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.వర్షాకాలం పంట నుండి రైతులకు రూ.500 బోనస్ చెల్లిస్తామని,స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తామని,తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో రూ.లక్ష వేస్తామని,ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించారని ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తామని,రోజువారి కూలీ రూ.400లకు పెంచుతామని రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.ఈ నెల13న జరగనున్న ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు



కరీంనగర్, మే 6, (ప్రజాజ్యోతి): కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై కాంగ్రెస్ సీనియర్ నేత మల్యాల సుజిత్ కుమార్ సోమవారం ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతా పార్టీ తరపున ఎంపీగా పోటీ చేస్తున్న ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ కుమార్ పదే పదే విద్వేష పూరిత ప్రసంగాలను చేస్తూ, బహిరంగంగా ప్రజలను రెచ్చగొడుతూ, తన ప్రసంగాలలో హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడిని నా రాముడు అని, తనకు చెందిన వాడిగా ఆ రాముని పేరుని ఎన్నికల ప్రచారంలో వాడుకుంటున్నాడన్నారు. అంతేకాకుండా ఏ రోజు కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ లేదా రాష్ట్ర జాతీయ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాముడిని అవమానించని సందర్భాల్లో కూడా తన ప్రత్యర్థి పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరాముడిని అవమానిస్తున్నారంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ ఎన్నికల్లో లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. ఇటీవల మే 5న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని గంగాధర మండలంలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ప్రచారంలో కూడా ఈ వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు మద్దతుగా నిలుస్తుందని, భారత రాజ్యాంగం ప్రకారం అల్పసంఖ్యాక వర్గాల వారికి ఇచ్చిన రిజర్వేషన్ల వల్ల జి.హెచ్.యం.సి. ఎన్నికల్లో హిందువులు గెలవాల్సిన 30 స్థానాల్లో ఇతరులు కార్పొరేటర్లుగా గెలిచారని, దీనిని హిందూ సమాజం గుర్తించి తనకు ఓటు వేయాలని మతవిద్వేషాలను రెచ్చగొడుతూ, మతపరంగా ఓట్లు అడుగుతూ రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రచారాన్ని సాగిస్తున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ స్థానాల్లో, అన్ని మండలాల్లో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి సమాజంలో అశాంతిని సృష్టించే ప్రయత్నం చేస్తున్నటువంటి బండి సంజయ్ కుమార్ ని ఎన్నికల ప్రచారానికి పూర్తిగా దూరంగా ఉంచవలసిందిగా కోరారు. బండి సంజయ్ కుమార్ అనే సదరు వ్యక్తి గతంలో కూడా రాముడిని వాడుకుంటూ, ఎన్నికల ప్రచారాలు చేస్తున్నారన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రజల మధ్యన హుస్నాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులైన పొన్నం ప్రభాకర్ పై బహిరంగంగా వ్యాఖ్యలు చేసి, పొన్నం ప్రభాకర్ కి, అలాగే పొన్నం ప్రభాకర్ తల్లికి, పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులకి మనస్థాపానికి గురైయ్యేలా బాధ పెట్టడం జరిగిందన్నారు. ఇలాంటి విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నటువంటి బండి సంజయ్ పై తక్షణమే చర్యలు చేపట్టవలసిందిగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఓటర్ గా విన్నవించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రజా సంబంధాల అధికారి దొంతి గోపి ఉన్నారు.

## బీజేపీ ఒడిద్దాం, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం


– కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మద్దతుగా విద్యార్థి, ప్రజా సంఘాల ప్రచారం



వేములవాడ, మే 6, (ప్రజాజ్యోతి): కరీంనగర్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాలోని విద్యార్థి , ప్రజా సంఘాల నాయకులు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, లంబాడా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బాణోత్ నరేష్ నాయక్, బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లడుతూ వేల అమిలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశానికి చేసింది ఏమి లేదని అన్నారు. ఇచ్చిన ఒక్క అమీ నెరవేర్చ కుండా ఏటా 2కోట్ల ఇస్తా అని ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా నిరోధ్యగులని మోసం చేసింది అని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్త అని, రైతు వ్యతిరేకా చట్టాలు తెచ్చి, తిరగబడ్డ రైతులను కాల్చి చంపించింది అని, నిత్యావసర వస్తువుల ధరలతో పాటు వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సమన్యుల నడ్డి విరించిందని తెలిపారు. దేశ సంపద మొత్తని అధని, అంబానీలకు అమ్ముతూ, దేశాన్ని అధోగతి చేస్తుంది అని విమర్శించారు. చేసిన అభివృద్ధి లేక చెప్పు కొవానటానికి ఏమి లేక, దేవుళ్ళలు అడ్డు పెట్టుకొని బిచ్చ మొత్తుకునట్టు, రాముని పేరూ చెప్పి ఓట్లు అడుక్కుంటున్నారని అన్నారు. 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అని, రిజర్వేషన్లు తీసేస్తం అని బహిరంగానే చెప్పుకుంటున్నారని అన్నారు. అల అయితే దేశంలో ప్రజాస్వామ్యం ఖుని అయ్యి, స్వేచ్ఛ సమానత్వం లేక అడుగే దిక్కు లేకుండా పోయి దేశాన్ని మొత్తం నాశనం చేసి, దేశాన్ని కూడా ప్రవేట్ వ్యక్తులకు అమ్మేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, బీసీ, ఎస్టీ మైనార్టీలు మేల్కోవాలిసిన అవసరం ఉందని సూచించారు. బీజేపి గద్దె దించాలి అంటే కాంగ్రెస్ అభ్యర్థి అయిన వెలిచాల రాజేందర్ రావుని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడుగా అస్థం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ముస్కం జలంధర్, యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షుడు దుప్పల శ్రీనాథ్ చిట్యాల రాజేష్, ఎన్ఎస్యుఐ నాయకులు జక్కుల రాజేష్, ప్రేమ్ సాగర్, అన్వర్, నితీష్,రవి, శిన్నన, జపర్, వేణు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలి

– జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, మే 6, (ప్రజాజ్యోతి): సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుల పై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనల పై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనల ను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఈ ప్రకటనలో తెలిపారు.

## డైలాగులతో ఓట్ల రాజకీయం

– మహిళలతోనే కుటుంబానికి భరోసా

– బడుగు, బలహీన ,వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి

– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్



హుజురాబాద్ / ప్రజాజ్యోతి : డైలాగులతో ఓట్ల రాజకీయం చేస్తూ పబ్బం గడుపుతున్న రాజకీయ నాయకులకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు మద్దతుగా వీణవంక మండలంలోని మామిడాల పల్లి ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కష్టపడితేనే దేవుడు ఫలితాన్ని అందిస్తాడని, దేవుడి ఫోటో పెట్టుకుని అక్షింతలు వచ్చాయా అంటూ రాజకీయాలు చేయడం సరైనది కాదన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని, నాడు ఇందిరమ్మ రాజ్యం నుండి నేడు రేవంత్ రెడ్డి ప్రజా పాలన వరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందుందని, పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యవంతంగా ఉన్నతంగా అభివృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం భరోసాగా ఉంటుందని వెల్లడించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి సెంటిమెంట్ డ్రామాలు ప్లే చేసి గెలిచిన తర్వాత అందుబాటులో ఉండకుండా కేసీఆర్ భజన కార్యక్రమాల్లో నిమగ్నమైపోయారని ధ్వజమెత్తారు. దేవుడి మీద భక్తి గుండెల్లో ఉండాలి .. అభివృద్ధి చేతుల్లో ఉండాలని ఒకసారి ప్రజలందరూ ఆలోచించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రణవ్ గారి వెంట కాంగ్రెస్ నాయకులు వున్నారు.

### ప్రాంతీయ దవాఖాన

## సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన




వేములవాడ, మే 6, (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని ప్రభుత్వ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందిపై కొంతమంది విధులకు ఆటంకం కలిగించి వైద్యులపై దాడి చేసినందుకు నిరసనగా సోమవారం వేములవాడ ప్రాంతీయ దావాఖానాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులపై సజీవ దహనానికి ప్రయత్నం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్ ఇండెంట్ ఆర్ మహేష్ రావు, డాక్టర్లు తిరుపతి, సంతోష్ చారి, అనిల్ కుమార్, సుభాషిని, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో ప్రతిపక్ష హెూదాలో తెలుగుదేశం పార్టీ నిలుస్తుంది

– సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఆవునూర్ దయాకర్ రావు



వేములవాడ, మే 6, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల నియోజకవర్గ కార్యాలయంలో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంను సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఆవు నూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలపడుతుందని ప్రతిపక్ష హెూదాను నిర్వహిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలపడుతుందని ప్రతిపక్ష హెూదాను నిర్వహిస్తుందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో పార్టీ ఆదేశానుసారం కట్టుబడి ఉంటామని అన్నారు. అలాగే పార్టీకి కార్యకర్తలే ముఖ్య బలం అని, నాయకులు ఎందరూ పోయిన కార్యకర్తలు మాత్రం తెలుగుదేశం జెండాను వదలలేరని అన్నారు. వారి యొక్క సేవలను పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్,పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మచ్చ ఆంజనేయులు,రాష్ట్ర అధికార ప్రతినిధి దామర సత్యం,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిలు మ్యాన వెంకటేశం,ఆడేపు లక్ష్మీనారాయణ,ఎస్సి సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు సదానందం,టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి,చెట్కూరి నారాయణ గౌడ్,మాలోత్ సూర్యనాయక్,ప్రభాకర్ పెద్దనపల్లి రాములు,కడారి రాంరెడ్డి,సుద్దాల దేవయ్య,పంజా బాలరాజు,బింగి వెంకటేశం,జెట్టి కొమురయ్యా,రంగారావు,మిద్దె ప్రకాశ్, దత్తద్రి,రామస్వామి గౌడ్,వెంకటేశం,దేవయ్య,నక్క రాజయ్య,బాష్ మియా,గుజ్జె అశోక్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ళ బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో కనిపించని అభివృద్ధి

– మెజార్టీ ప్రజాసంక్షేమాన్ని మరిచిపోయిన బీజేపీ – బీఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలింది

– కాంగ్రెస్ పార్టీతోనే అబివృద్ధి, సంక్షేమం సాధ్యం – మాజీ శాసనసభ్యుడు టీపీసీసీ స్పోక్స్ పర్సన్ కటకం మృత్యుంజయం




కరీంనగర్, మే 6, (ప్రజాజ్యోతి): పదేళ్ళ బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, ప్రజాసంక్షేమం నొచ్చుకోలేదని మాజీ శాసనసభ్యులు టిపిసిసి స్పోక్స్ పర్సన్ కటకం మృత్యుంజయం అన్నారు. ఆయన మాట్లాడుతూ.. మెజార్టీ ప్రజాసంక్షేమాన్ని బిజెపి ఏనాడు మరిచిపోయిందని, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి చేయని పనులు ఇప్పుడు మళ్లీ గెలిస్తే పనులు చేస్తామని చెబుతూ ఉన్నారన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా అభివృద్ధి విషయంలో వెనుకబడిన బిఆర్ఎస్ నేత కేసిఆర్ కు తెలంగాణ పదాన్ని ఉచ్చరించే హక్కు లేదన్నారు. టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చి పార్టీ నుండి తెలంగాణ పదాన్ని తొలగించి తన గొయ్యి తానే కేసీఆర్ తవ్వుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారులు, కళాకారులు, కవులు, విద్యార్థుల ఉద్యమాలతో 1200 మంది ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డదని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలిందని, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేసీఆర్ అవినీతి పాలనకు కేంద్ర బిందువు అయిందన్నారు. గ్రానైట్, ఇసుక మాఫియాలతో వాటి ఆనవాళ్లు లేకుండా చేశారన్నారు. ఒకటే నెంబర్ ప్లేట్ తో ఉన్న సుమారు 100 వాహనాల్లో ఇసుకను హైదరాబాద్ వంటి నగరాలకు తరలించిన అడిగే దిక్కులేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక అవసరాలకే ఇసుక తీసుకువెళ్లే అవకాశం కల్పించినాము. అది కూడా ట్రాక్టర్లతో మాత్రమేనన్నారు. కాంగ్రెస్కు ఎనిమిది, బిజెపికి ఎనిమిది సీట్లు పంచుకున్నారని, హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీకి ఏమి సీట్లు రావని చెప్పకనే చెప్పిండన్నారు. బిఆర్ఎస్ పార్టీ వారిని కరీంనగర్లో తీగల వంతెన కట్టమని ఎవడు అడిగిండని, బిఆర్ఎస్ వారు చేసినటువంటి పాపాలు నేడు ఈ రాష్ట్రానికి శాపాలుగా మారాయన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించకుండా కెసిఆర్ ను జైలుకు పంపించలేదంటే కేసీఆర్ కు మోడీకి మధ్య ఉన్న చీకటి ఒప్పందం వల్లేనన్నారు. టిఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదు ఉద్యమ పార్టీ అని, బిఆర్ఎస్ గా మార్చి మహారాష్ట్రలో సభ పెట్టడానికి తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుండి 50 వేల వాహనాల్లో తరలించింది నిజం కాదా అన్నారు. కాంగ్రెస్ పాలనలో గరీబి హటావో అంటే, బిజెపి, బిఆర్ఎస్ పాలనలో గరీబుకు హటావో అంటున్నారన్నారు. గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం పార్టీ కోసం గాంధీ కుటుంబం 196 కోట్లు దారా దత్తం చేసిందని, అదే కవిత ఆరు లక్షల గడియారం పెట్టుకుందని, మోడీ 10 లక్షల సూటు ధరిస్తాడని, ఎంతసేపు మీకు సంపద మీదనే ఆలోచన, రాముడు పేరుమీద బ్రతకాలని ఆలోచనలో ఉన్నారన్నారు. కాంగ్రెస్ కు 13 నుండి 14 సీట్ల వరకు వస్తాయని ఆలోచనలో ఉందని, బిఆర్ఎస్ కు గుండు సున్న, బిజెపికి మూడు లేదా నాలుగు సీట్లు రావచ్చు, ఎంఐఎంకు ఒక సీటు వస్తుందని అన్నారు.

## యువత ఉపాధి కోసం బిజెపికి ఓటేయ్యాలి

### - భారతీ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ మదన్ లాల్, జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్

ఖమ్మం, మే 6 ప్రజా జ్యోతి.

అభివృద్ధి ఉపాధి కోసం యువత బిజెపికి ఓటేయాలని భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ మదన్ లాల్, జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్ లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఎంపీగా గెలిచి యువతకు నామాలు పెట్టడం తప్ప నామా చేసింది శూన్యం అన్నారు. 11 రాష్ట్రాల్లో వ్యాపారాలు పారిశ్రామిక వేత్త అయిన నామా నాగేశ్వరరావు యువతకి చేసింది ఏమీ లేదన్నారు. జిల్లాలో అనేకమంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉండగా ముగ్గురు మంత్రులు నాకు కావాలి, నాకు కావాలని





కొట్లాడుతుంటే బెంగళూరులో వ్యాపారం చేసే వ్యక్తిని తీసుకొచ్చి, కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. వారి వ్యాపారాలు చేసుకోవడానికి, ఆస్తులు పెంచుకోవడానికి తప్ప సేవ చేయడానికి రాలేదని యువత గమనించాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టి 100 రోజుల్లో అభివృద్ధి చేస్తామని, పింఛన్ 4వేలకు పెంచుతామని, మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని, రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని మాయమాటలతో అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సౌమ్యుడు, యువత ఉపాధి కోసం, ఖమ్మం జిల్లాను అభివృద్ధి పరిచేందుకు వచ్చిన అభ్యర్థిగా గుర్తించి, మోడీ ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసేందుకు బిజెపికి ఓటేసి తాండ్ర ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి భానోత్ పృథ్వి రాథోడ్, రుద్రగాని మాధవ్ గౌడ్, గుగులోతు హుస్సేన్ నాయక్, బట్టు రాహుల్ నాయక్, ఎలిసెట్టి మణికంఠం, మహేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో వంద కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

### నాచేపల్లి, కట్టు కాచారం, రాజేశ్వరపురం గ్రామాల నుంచి హస్తం గూటికి.. నేలకొండపల్లి బీఆర్ఎస్ కు ఎదురుగాలి

నేలకొండపల్లి మే 6 ప్రజా జ్యోతి.

నేలకొండపల్లి మండలంలో బీఆర్ఎస్ కు వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీ విధానాలు, నాయకత్వం తీరు నచ్చక పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారు.



సోమవారం రాజేశ్వరపురం నుంచి దండా పుల్లయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, నాచేపల్లి నుంచి బోయపాటి రాంబాబు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, కట్టు కాచారం నుంచి పలు కుటుంబాల వారు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పాలన నచ్చి.. స్వచ్ఛందంగా అనేకమంది తరలివస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని అభయమించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి.. ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ లో చేరిన వారిలో..: మాజీ సొసైటీ చైర్మన్ పచ్చ తిరుపతయ్య, డైరెక్టర్ మందడి వెంకట రామారావు, మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, బాధ్యులు దొండ కొండలు, నాయకులు తీగలపల్లి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సైదా బాబు, గోగుల శేఖర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో.. రామ సహాయం నరేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఖమ్మానికి విక్టరీ వెంకటేష్ రాక...!

ఖమ్మం మే 6 ప్రజాజ్యోతి.

సినీ హీరో విక్టరీ వెంకటేష్ ఈ నెల 7వ తేదీన మంగళ వారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘు రాం రెడ్డి కి వియ్యంకుడు కావడంతో ఆయన గెలుపు కోసం ప్రచారం చేసేందుకు వస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గంటలకు ఖమ్మం మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగే రోడ్ షో లో పాల్గొంటారన్నారు. అనంతరం రాత్రి 8గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని



కొత్తగూడెం క్లబ్ లో జరిగే పుర ప్రముఖుల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెంకటేష్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వెంకటేష్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# దళిత ద్రోహి ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### రాజకీయ జీవితాన్ని అందించిన వారికి వెన్నుపోటు పొడిచిన ద్రోహి..

### కడియం శ్రీహరి ఎమ్మెల్యే కాక ముందే నేను క్లాస్ వన్ కాంట్రాక్టర్ ను ..

### డాక్టర్ కడియం కావ్య దళితురాలు కాదు..

### బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ .

హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 06, ప్రజా జ్యోతి

దళితుల పేర్లు చెప్పుకొని పదవులను రాజ భోగాలను అనుభవిస్తూ ఆ దళితులకే నమ్మకద్రోహం చేస్తున్న స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దళిత ద్రోహి అని వరంగల్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని పలు గ్రామాలు తిరుగుతూ భారతదేశ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలను కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో కుంభకోణాలు, బాంబు మోతలతో దినదిన గండంగా ప్రజలు కాలం వెల్లతీసే వారన్నారు. అలాగే భారతదేశాని పలు దేశాలలో అప్పులు కుప్పలుగా తెచ్చి దేశాన్ని అప్పులు ఊబిలోకి కూరుకుపోయిన భారతదేశాన్ని ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ పదవి బాధ్యతలు చేపట్టినారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులను మిత్తిలు అసలు చెల్లిస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశాన్ని తీర్చిదిద్దిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కుతుందని ఆరూరి రమేష్ కొనియాడారు. ముచ్చటగా మూడోసారి కూడా భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ విజయదుంబి మోగిస్తారన్నారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు భారతదేశానికి బ్రహ్మరథం పడుతున్నాయని ఓర్వలేని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని దుయ్య పట్టారు. కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో వరంగల్ జిల్లా ప్రజలు లేరన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అరూరి రమేష్ అన్నారు. పాఠాలు చెప్పుకునే నిరుపేదైన ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఎన్టీ రామారావు గుర్తించి రాజకీయ బిక్ష పెట్టి ఎమ్మెల్యేను చేస్తే ఆయనకు వెన్నుపోటు పెడిచి చంద్రబాబుతో చేతులు కలిపారున్నారు. బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నమ్మి డిప్యూటీ సీఎం చేస్తే నీ స్వార్థం కోసం బిఆర్ఎస్ లో ఎవరు లేకుండా చేసి కెసిఆర్ ను బ్లాక్ మెయిల్ చేసి నీ కూతురుకి టిక్కెట్టు వచ్చేటట్టు చేసుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ టికెట్ పై ఓడిపోతుందని నీ కూతురును ఎంపీ చెయ్యాలనే స్వార్థంతో కాంగ్రెస్ లో చేరింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇంత మందిని మోసం చేస్తూ నీ తీస్వార్థం కి బలి చేస్తావని ఆరూరి రమేష్ ప్రశ్నించారు. వరంగల్ జిల్లా ప్రజలు నీ మోసాలను నీ నమ్మక ద్రోహి తనమును, నీ దోపిడీని గుర్తించారని ఎన్ని జిమ్మిక్కులు చేసినా





కడియం కావ్య ఓటమి తప్పదు అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎమ్మెల్యే కాకముందే నేను ఏ వన్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ని బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. నన్ను విమర్శించే అర్హత నైతిక హక్కు కడియం శ్రీహరికి లేదని ఘాటుగా హెచ్చరించారు. ప్రజల ఆశీస్సులతో కాంట్రాక్టు పనులు చేసి అభివృద్ధి పథంలో పోతున్న నన్ను ఓర్వలేక విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ఆమె అసలు దళితురాలు కాదని ముస్లింను పెళ్లి చేసుకొని ఎట్లా దళితురాలు అవుతుందని ఆరూరి రమేష్ ప్రశ్నించారు. వరంగల్ జిల్లా దళితులు ఎస్సీ, ఎస్టీ బీసీలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే కేంద్రం నుంచి వరదలాగా నిధులు తెచ్చి ఉమ్మడి వరంగల్ జిల్లా నే రాష్ట్రానికి ఆదర్శంగా నిలుపుతానన్నారు. మీ బిడ్డగా మీ అన్నగా మీ తమ్మునిగా మీ ఆశీర్వాద కోసం వస్తున్నాను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే మీ సేవకుల్లా ఉండి పని చేస్తానన్నారు. వరంగల్ జిల్లా ప్రజల అభివృద్ధి నా జీవిత లక్ష్యంగా పెట్టుకొని పనిచేసి సంక్షేమ పథకాల అందించి మీ రుణం తీర్చుకుంటానని బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు.

# దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం:భట్టి

**బీజేపీ,బీఆఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు**

**-కేంద్రంలో బీజేపీ వస్తే రిజర్వేషన్లు రద్దు**

**- బోనకల్ రోడ్ షోలో మంత్రి పొంగులేటి**

**-పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు: ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి**

బోనకల్ ,మే06, ప్రజాజ్యోతి:

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బోనకల్ మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్,బీజేపీ ప్రభుత్వాలపై నిప్పులుచెరిగారు.రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు.ఖమ్మం జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్,కమ్యూనిస్టుల మధ్య నువ్వా నేనా అన్నట్టు పోటీ ఉండేది.ఇవాళ కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి పార్లమెంటు ఎన్నికల్లో నిలబడ్డారు.ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో ఇంకో పార్టీ అభ్యర్థి ఓట్లు అడిగేందుకు స్థాన ఉందా అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రశ్నించారు. కాంగ్రెస్ సిపిఎం సిపిఐ తో పాటు కూటమికి తెలుగు తమ్ముళ్లు సైతం మద్దతు ఇస్తున్నారని వివరించారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ ఒక్క సీటు గెలిచే పరిస్థితి లేదు. ఇవాళ ఏం చూసుకొని ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నాడు, ఒక సీటు గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి కేంద్రంలో మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతయింది.కారు గ్యారేజ్ కి వెళ్ళింది. స్టీరింగ్ ఒకరు టైర్లు ఒకరు ఊడ తీసుకొని వెళ్ళిపోయారు, ఇక ఈ రాష్ట్రంలో కారు గురించి ఆలోచన చేయాల్సిన అవసరం లేదన్నారు.గతంలో కాంగ్రెస్ హయాంలోని ప్రభుత్వాలు ఏ విధంగా అభివృద్ధి చేశాయో భవిష్యత్తులోనూ అదే విధంగా అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ఎక్కడో గేట్లు ఎత్తితే కృష్ణమ్మ ఖమ్మం జిల్లా భూములను తడుపుతుంది అన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారానే ఇది సాధ్యమైంది అన్నారు.
ఖమ్మం జిల్లా భూములు సస్యశ్యామలం చేసేందుకు మన ప్రియతమ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 1400 కోట్లతో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు చేపడితే, బీఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో 25 వేల కోట్లకు అంచనాలు పెంచారు. ఇప్పటివరకు ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసి చుక్క నీరు అందించని దుర్మార్గులు బీఆర్ఎస్ పాలకులు అని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని ఇందిరమ్మ ఆధ్వర్యంలో రాజీవ్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలు పూర్తిచేసి ఖమ్మం జిల్లా రైతుల కాళ్లు కడుగుతామన్నారు.
ధనిక రాష్ట్రాన్ని పదేళ్లు బిఆర్ఎస్ పాలకుల చేతిలో పెడితే ఏ ఒక్క నెల మొదటి వారంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేకపోయారు. అదే ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల నుంచి ప్రతి నెల మొదటి తేదీనే ఉద్యోగుల బ్యాంక్ ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్నామన్నారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు, హాస్టళ్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 69 లక్షల మంది రైతులకు గాను ఇప్పటివరకు 65 లక్షల మందికి రైతుబంధు నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. ఈరోజు కూడా జమ అయ్యాయి. మీరు రైతుబంధు మొదలుపెట్టి తొమ్మిది నెలలపాటు వేశారు, మేం ఐదు నెలల లోపే పూర్తి చేస్తుంటే కాంగ్రెస్ వాళ్లు రైతుబంధు వేయలేదని బీఆర్ఎస్ నేతలు కాకుల్లా అరుస్తున్నారు అని విమర్శించారు.అబద్దాల పునాదులపై పుట్టిన బిఆర్ఎస్ ఇంకా అబద్ధాలు మాట్లాడుతోంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు బండకేసి బాదిన బుద్ధి రాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిడుతున్నారు. ఇది ప్రజల ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పైసా వృధా పోనివ్వకుండా రాష్ట్రంలోని ప్రజలకు పంచుతాము. అందుకే ఆరు గ్యారెంటీలు ప్రకటించాం వాటిని అమలు చేస్తున్నాం అన్నారు. కెసిఆర్ సారు చేసే దోపిడీలు ఆపితే సంక్షేమ పథకాలు అమలు చేస్తాం అని ఎన్నికల ముందు చెప్పాం, అన్నట్టే మీరు గెలిపించారు. అధికారం చేపట్టిన అరగంటలోనే మహిళలకు ఉచిత బస్సు రవాణా, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేస్తున్నామన్నారు.ఈ రాష్ట్రంలోని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఎన్నికల ముందు భద్రాచలంలోని సీతారామస్వామి దేవాలయంలో పూజలు చేసి పినపాకలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశాం.ఈలోపు ఎన్నికల కోడ్ వచ్చింది. 5 లక్షల వ్యయంతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు మొదటి దశలో చేపట్టనున్నాం. ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష ఆరు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించనున్నాం. ఎన్నికల కోడ్ ముగిగానే ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమాన్ని చేపడతారన్నారు.పదేళ్లుగా దేశాన్ని పాలించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.కేంద్రం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు.మతాలు,కులాల మధ్య చిచ్చు పెడుతూ.. మోదీ అందరినీ ముంచారని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు అధికారంలో ఉండి.. అన్నీ నిర్వీర్యం చేశారని, ఈసారి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థనే దెబ్బతీస్తారని తెలిపారు.రిజర్వేషన్లు ఎత్తివేసి నిరంకుశంగా వ్యవహరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని, అందరూ హస్తం గుర్తుపై ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ అద్భుత పాలన ప్రజలకు అందిస్తుందని, టిఆర్ఎస్ బిజెపితో కలసి దేశాన్ని సర్వనాశనం చేసేందుకు ముందుకు వస్తున్నాయని ప్రజల అప్రమత్తంగా ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో తనని కాంగ్రెస్ పార్టీ తరపున అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేసెందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐదేళ్లు మీ అందరికీ సేవ చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజలను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,టీపీసీసీ నేత జెట్టి కుసుమ కుమార్, సీపీఐ నాయకులు భాగం హేమంత రావు,సీనియర్ నాయకులు కోట రాంబాబు,పొన్నం వెంకటేశ్వర రావు, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్, సీపీఎం సీపీఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పరిరక్షణకు కాంగ్రెస్ ను గెలిపించండి

### -సిపిఐ నేత బాగం

### -సిపిఐ కార్యాలయంకు వెళ్లి మద్దతు కోరిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం

ఖమ్మం మే 6 ప్రజా జ్యోతి.

సెక్యులరిజం, ప్రజాస్వామ్య పరిరక్షణకు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం





హేమంతరావు కోరారు. బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేసిందని మరోమారు గెలిస్తే మరింత ప్రమాదమని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి సోమవారం ఖమ్మంలోని సిపిఐ కార్యాలయంకు వెళ్లి ఆ పార్టీ నాయకులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలన ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నించింది తప్ప దేశాన్ని అభివృద్ధి చేసింది లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేళ్లనుముకుని తద్వారా చైతన్యవంతమైన తెలంగాణ సమాజాన్ని కలుషితం చేయాలని భావిస్తుందని హేమంతరావు ఆరోపించారు. పోరాటాలకు నెలవైన ఖమ్మంజిల్లాలో వామపక్షాల -మద్దతుతో కాంగ్రెస్ గెలుపు ఖరారైందని కానీ అత్యధిక మెజార్టీని ఇచ్చి కమ్యూనిస్టుల సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు.

**ఐదేండ్లు అవగాహనతో పనిచేద్దాం: రామసహయం**

కమ్యూనిస్టులతో నా స్నేహం ఐదేండ్లు కొనసాగుతుందని ఈ బంధాన్ని నిరంతరం కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, జిల్లా అభివృద్ధికి తోడ్పాడదామని పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహయం రఘురాంరెడ్డి కోరారు. తాను స్థానికుడినని ఖమ్మంజిల్లా ప్రజల సమస్యలు తనకు తెలుసునని ఎంపిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బిజెపి అభ్యర్థి అభివృద్ధి లేదంటున్నారని కానీ బిజెపి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. బిజెపి గెలిస్తే ప్రమాదం తెచ్చిపెట్టుకున్నట్లు అవుతుంది తప్ప అభివృద్ధి జరగదన్నారు. ఇక బిఆర్ఎస్, బిజెపి ఒకటేనని రాష్ట్రంలో బిఆర్ఎస్కు ఇక స్థానం లేదని ఆయన తెలిపారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, కార్పొరేటర్ బిజి క్లైమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, కాంగ్రెస్ నాయకులు స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో డబ్బు మద్యం ప్రలోభాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మే 6 ప్రజాజ్యోతి.

ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు



తీసుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం రిటర్నింగ్ అధికారి, సత్తుపల్లి మండలం బి. గంగారం గ్రామంలో మేడిశెట్టివారిపాలెం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ తనిఖీ చేశారు. వాహన తనిఖీ రిజిష్టరు పరిశీలించారు. ఏ రకాల వాహనాలు తనిఖీ చేస్తున్నది, ఇంతవరకు చెక్ పోస్ట్ తనిఖీల్లో పట్టుకున్న నగదు, మద్యం, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వాహనాలు, రాజకీయ పార్టీల వాహనాలు తదితర అన్ని రకాల వాహనాల తనిఖీలు చేయాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సీజర్లపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ అధికారులు తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మే 6 ప్రజా జ్యోతి.



అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో అగ్ని ప్రమాదాల నియంత్రణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుచున్నట్లు, అవగాహన తో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వీటిని నివారించవచ్చని ఆయన అన్నారు. జిల్లాలో ఏ మండలం, ఏ ఏ గ్రామాల నుండి అగ్ని ప్రమాదాలకు సంబంధించి కాల్స్ వస్తున్నది పరిశీలించి, ఆయా గ్రామాల్లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేయాలన్నారు. గడ్డివాములు ఇండ్ల వద్ద ఉంచకుండా, పొలాల్లో పంట వ్యర్థాలు కాల్చకుండా అవగాహన తేవాలన్నారు. రైతువేదికల్లో అగ్ని ప్రమాదాల నియంత్రణ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పిడుగుల వల్ల ఏటా మరణాలు సంభవిస్తున్నాయని, పిడుగుల పట్ల జాగ్రత్తలు, చేయాల్సిన, చేయకూడని పనులపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. అడవుల దగ్గర్లో ఉన్న పంట పొలాల్లో వ్యర్థాల కాల్చివేతతో, బీడీ, సిగరెట్ కాల్చడం, వంటలు చేయడం వల్ల అడవుల్లో మంటలు వ్యాపించి నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు విచారణ చేసి, బాధ్యులపై కేసులు నమోదుచేసి, నష్టం రాబట్టడం, క్రిమినల్ కేసులు నమోదుచేయడం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్ధ్ విక్రమ్ సింగ్, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి రేమాండ్ బాబు, అగ్నిమాపక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967